RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 258 గురువారం 17 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## జపాన్ చేరుకున్న రేవంత్ రెడ్డి



2లో

- ఎయిర్ పోర్ట్ లో సాదరపూర్వక స్వాగతం
- నారిటా – జపాన్ – ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్
- నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి బయలు దేరిన బృందం
- టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హిరోషిమాలో పర్యటన
- ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## దేశంలోనే అత్యుత్తమ పనితీరులో తెలంగాణ నంబర్ వన్

2లో

అగ్రస్థానంలో నిలిచినందుకు పోలీసు శాఖను అభినందించిన సీఎం రేవంత్

కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ అంశంలో

తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానం




## 'రాజీవ్ యువ వికాసం' ఒక గేమ్ ఛేంజర్




- దీనిని సాధారణ సంక్షేమ పథకంగా చూడొద్దు'
- రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్లతో డిప్యూటీ సీఎం సమావేశం
- ఈ పథకాన్ని సంక్షేమ పథకంగా చూడవద్దన్న భట్టి విక్రమార్క
- గేమ్‌ఛేంజర్ లాంటి ఈ పథకానికి బ్యాంకర్లు సహకరించాలని విజ్ఞప్తి

రాజీవ్ యువ వికాసం పథకం రాష్ట్రంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా భవన్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై బ్యాంకర్లతో ఆయన సమావేశం అయ్యారు. రాజీవ్ యువ వికాసాన్ని సాధారణ సంక్షేమ పథకంగా చూడవద్దని బ్యాంకర్లను భట్టి విక్రమార్క కోరారు. మానవీయ కోణంలో రూపొందించిన ఈ పథకానికి బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. 3 నుంచి 15 రోజుల పాటు శిక్షణ : స్వయం ఉపాధి పథకాలకు ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ ఇంత పెద్ద మొత్తంలో కేటాయించలేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కొలువుల కోసం

- మిగతా 2 లో

## వాణిజ్య యుద్ధం ప్రపంచ యుద్ధంలా పెరిగింది

- ★ ట్రంప్ చైనాపై 245% సుంకం విధించారు
- ★ అమెరికా హద్దు మీరింది
- ★ సాయుధ పోరాటం కాకపోయినా,తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంది
- ★ అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూలిపోతాయి
- ★ ప్రపంచంలోని దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయి
- ★ ఎగుమతులు మరియు దిగుమతులు ప్రభావితమవుతాయి



2లో

## ఆర్థికంగా చితికిపోయాం..

### ఎక్కువ నిధులకు సిఫార్స్ చేయండి



- కేంద్ర ఆర్థిక సంఘానికి చంద్రబాబు వినతి
- కేంద్రం ప్రస్తుత ఇస్తున్న సాయంతో కొంతముందుకు వెళుతున్నాం
- గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడం లేదు
- ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047

గత అయిదేళ్లలో ఆర్థికంగా చితికిపోయాం ఉదారంగా కేంద్రం సాయం అందించేలా ప్రతిపాదనలు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్రం ప్రస్తుత ఇస్తున్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడం లేదని వారికి దృష్టికి తెచ్చారు.. కాగా , పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం బృందం నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటనకు అమరావతికి చేరుకుంది.. ఈ సందర్భంగా ఈ సంఘ ప్రతినిధులు

- మిగతా 2 లో

## నామినేటెడ్ పదవుల పండగ




2లో

- 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించిన కూటమి ప్రభుత్వం
- అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత
- తొలి విడతగా 47, రెండో విడతలో 38 కమిటీలకు ప్రభుత్వం ఛైర్మన్లను నియమకం
- 30 స్థానాల్లో టీడీపీకి 25, జనసేనకు 4, బీజేపీకి 1 కేటాయించింది
- మూడూ విడతల్లో కలిపి 115 భర్తీ అయ్యాయి

# మొదటిపేజీ తరువాయి

## దేశంలోనే అత్యుత్తమ పనితీరులో తెలంగాణ నంబర్ వన్

అత్యుత్తమ పనితీరుతో దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ శాఖ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ అంశంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినట్లు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025 తేల్చింది.ఈ నివేదికను టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించాయి. ఇందులో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ అన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడంలో, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ పేర్కొన్నారు.రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో తెలంగాణ పోలీసులు ఇలాంటి మరిన్ని విజయాలను సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## నామినేటెడ్ పదవుల పండగ

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పదవుల పండగ మళ్లీ మొదలైంది. మరోసారి తాజాగా 30 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ఏపీ సర్కార్ ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపింది. ఇందులో 30 స్థానాల్లో టీడీపీకి 25, జనసేనకు 4, బీజేపీకి 1 కేటాయించింది. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది.ఇటీవలే తొలి విడతగా 47, రెండో విడతలో 38 కమిటీలకు ప్రభుత్వం ఛైర్మన్లను నియమించిన విషయం తెలిసిందే. తాజాగా ఇవాళ 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. దీంతో మూడూ విడతల్లో కలిపి 115 భర్తీ అయ్యాయి. ఇందులోనూ జనసేన, బీజేపీలకు ప్రాధాన్యం కల్పించింది. త్వరలోనే మిగిలిన వాటికీ నియమించనున్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడతల వారీగా నామినేటెడ్ పదవుల జాబితాలను విడుదల చేస్తోంది. పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఛైర్మన్లు, డైరెక్టర్లను నియమించింది. మిత్రపక్షాలతో సర్దుబాటులో భాగంగా కొన్ని పదవులను వారికి కేటాయించింది.2025 : మరోవైపు మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, సభ్యుల ఎంపికకు టీడీపీ విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. కొన్ని నెలలుగా ఐవీఆర్ఎస్?, ఆన్‌లైన్, పార్టీ సహా వివిధ మార్గాల్లో పార్టీ కోసం పనిచేసిన నాయకుల వివరాలు సేకరించింది. పార్టీ శ్రేణుల మనోభావాలకు ప్రాధాన్యం ఇస్తూ ఎవరికి ఎలాంటి పదవులు ఇవ్వాలనే అభిప్రాయాలను కోరింది. వీటన్నిటిని క్రోడీకరించి పేర్లను ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. పాలకవర్గ గౌరవ ఛైర్మన్‌గా స్థానిక శాసనసభ్యుడు వ్యవహరిస్తారు. గౌరవ ఛైర్మన్, ఛైర్మన్‌తో కలిపి కమిటీలో 20 మంది సభ్యులుగా ఉంటారు. ఇందులో స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు, ముగ్గురు అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. మిగిలిన 14 మందిని నామినేటెడ్ విధానంలో సర్కార్ నియమిస్తుంది. ఛైర్మన్, సభ్యుల పదవీకాలం ఏడాది ఉంటుంది. సాధారణంగా మరో సంవత్సరం పొడిగింపు ఇస్తున్నారు. అంటే రెండేళ్లకు ఒకరు చొప్పున నాలుగు సంవత్సరాల్లో 436 మందికి ఛైర్మన్లుగా, 6,104 మందికి సభ్యులుగా అవకాశం లభిస్తుంది.

## అమరావతిలో రూ.4,668 కోట్లతో 5 టవర్ల నిర్మాణం

**టెండర్లు పిలిచిన సీఆర్డీఏ**

**రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచిన సీఆర్డీఏ - సచివాలయానికి 4, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్?కి టెండర్లు**

రాజధాని అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం పనులు ప్రారంభించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సచివాలయ టవర్?ల నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. సచివాలయం కోసం నాలుగు టవర్?లు, హెచ్ఓడీ కార్యాలయాల కోసం మరో టవర్ నిర్మాణం కోసం టెండర్?లను జారీ చేసింది. హెచ్ఓడీ టవర్ నిర్మాణం కోసం రూ. 1126 కోట్లకు టెండర్ పిలిచింది.సచివాలయం 1- 2 టవర్?ల కోసం రూ.1897 కోట్లతో మరో టెండర్, సచివాలయం టవర్? 3,4 కోసం రూ.1,664 కోట్లతో టెండర్?ల జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ. 4,668 కోట్లతో వ్యయంతో చేపట్టాలని నిర్ణయించింది. మే 1 తేదీన సచివాలయం, హెచ్‌వోడీ టవర్?ల నిర్మాణానికి టెక్నికల్ బిడ్?లు తెరవనుంది. ప్రస్తుతం సచివాలయంలో సీసీటీవీ వ్యవస్థతో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు, నిర్వహణ కోసం సైతం సీఆర్డీఏ టెండర్లు పిలిచింది.

# 'రాజీవ్ యువ వికాసం' ఒక గేమ్ ఛేంజర్




మొదటిపేజీ తరువాయి

కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో, గత పది సంవత్సరాలుగా నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని తెలిపారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థికంగా, సామాజికంగా యువతకు సహాయపడేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. రాజీవ్ వికాసం ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టించబడుతుందని, ప్రభుత్వం రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, బ్యాంకర్లు రూ.1,600 కోట్లు లింకేజీ ఇచ్చేందుకు ముందుకు రావాలని కోరారు. లబ్ధిదారులకు వ్యాపారాలు చేసుకునేందుకు, లాభాలు పొందడానికి 3 నుంచి 15 రోజుల పాటు శిక్షణ ఇస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.మరోసారి రాష్ట్ర స్థాయి బ్యాంకుల సమావేశం : జిల్లా స్థాయిలో కలెక్టర్లు బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అర్హులకు మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత మరోసారి రాష్ట్ర స్థాయి బ్యాంకుల సమావేశం నిర్వహించనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రభుత్వ వాటా విడుదల కాగానే బ్యాంకర్లు లింకేజీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, శరత్, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు."తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదు. రాజీవ్ యువ వికాసం పథకం రాష్ట్రంలో గేమ్ ఛేంజర్గా నిలిచిపోతుంది. సంక్షేమ పథకంగా చూడవద్దు. ఈ పథకానికి బ్యాంకర్లు సహకరించాలి."

# జపాన్ చేరుకున్న రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి

నారిటా - జపాన్ - ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్ చేరుకున్నారు. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి బయలు దేరిన బృందం ఈ రోజు మధ్యాహ్నం నారిటా ఎయిర్‌పోర్ట్ దిగారు.విమానాశ్రయంలో ఆయనకు సాదరపూర్వక స్వాగతం పలికారు అక్కడి అధికారులు..కాగా ఆయన పర్యటన ఈ నెల 22 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో భాగంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హిరోషిమాలో పర్యటించనున్నారు.ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర అధికారులు కూడా ఉన్నారు..ఇక ఈ పర్యటనలో ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ ఎక్స్‌పోలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక సహకారాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యం. ఈ పర్యటన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ సందర్భంగా రేవంత్ బృందం వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో భేటీ కానుంది.. వారికి తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు%ొ% ప్రభుత్వ పరంగా ఇస్తున్న పలు రాయితీలను వివరించనున్నారు.ఇక అధునాతన సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం కలిగిన దేశం కావడంతో, అక్కడి కంపెనీలతో ఒప్పందాలు తెలంగాణలో ఉద్యోగ అవకాశాలను సృష్టించవచ్చు. గతంలో రేవంత్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో 31,500 కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించారు. ఈ నేపథ్యంలో, జపాన్ పర్యటన కూడా ఇలాంటి విజయాన్ని అందిస్తుందని ఆశాభావం ఉంది. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో సహకారం పెరిగే అవకాశం ఉంది.ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు రాష్ట్రాన్ని అంతర్జాతీయంగా ప్రమోట్ చేసేందుకు దోహదపడుతుంది. ఈ వేదిక ద్వారా రాష్ట్ర సంస్కృతి, సామర్థ్యాలను ప్రదర్శించడం ద్వారా టూరిజం, వాణిజ్య రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయి. అదే సమయంలో, జపాన్‌తో సాంకేతిక భాగస్వామ్యం తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి ఉపయోగపడుతుంది. జపాన్ నైపుణ్య శిక్షణ, ఆవిష్కరణలలో ముందుండటంతో, ఈ సహకారం రాష్ట్ర యువతకు నూతన దిశను అందించవచ్చు. అయితే, ఈ పర్యటన విజయం అమలు తీరుపై ఆధారపడి ఉంటుంది. ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా, ఆచరణలోకి వస్తేనే నిజమైన ఫలితాలు కనిపిస్తాయి. గతంలో పలు ప్రభుత్వాలు పెట్టుబడులు తెచ్చినప్పటికీ, అమలులో జాప్యం వల్ల ప్రయోజనం పూర్తిగా దక్కలేదు. రేవంత్ ఈ అంశంలో పకడ్బందీ చర్యలు తీసుకుంటే, జపాన్ పర్యటన తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.

# ఆర్థికంగా చితికిపోయాం.. ఎక్కువ నిధులకు సిఫార్స్ చేయండి

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా సచివాలయానికి చేరుకున్న ఆర్థిక సంఘం సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన మంత్రి వర్గ సహచరులను , ఉన్నత స్థాయి అధికారులను ఆయన పేరు పేరునా పనగారియాకు పరిచయం చేశారు.అనంతరం రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుపై సచివాలయం మొదటి బ్లాక్లో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎగ్జిబిషన్ ను ఈ సంఘం ప్రతినిదులు తిలకించారు.. ఫొటో ఎగ్జిబిషన్లోని అంశాలపై సీఎం కేంద్ర ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలను ఎగ్జిబిషన్ లో ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా రాజధాని విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను సీఎం వివరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయంపై సీఎం ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 గురించి తెలిపారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు అనుకూలతల గురించి చెప్పారు. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలను మరోసారి వివరించారు. గత ఐదేళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసంతో ఎదుర్కొంటున్న సవాళ్లను వారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం అదనపు సాయం చేయాలని.. దానికి అనుగుణంగా ప్రతిపాదనలు ఇవ్వాలని సీఎం కోరారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్–2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వారికి వివరించారు. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు , ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**వివిధ పార్టీల ప్రతినిదులతో భేటి**

ఇక చంద్రబాబుతో సమావేశం ముగిసన తర్వాత విజయవాడలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఆర్థిక సంఘం సభ్యులు మాట్లాడనున్నారు. ఇక సాయంత్రం నోవాటెల్ హెూటల్లో ఆర్థిక సంఘం సభ్యులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి ఏడు గంటలకు విజయవాడలోని బెర్మ్ పార్కులో ముఖ్యమంత్రి ఇచ్చే డిన్నర్‌కు హాజరవుతారు. రాత్రి పది గంటలకు విజయవాడ ఎయిర్ పోర్టు నుంచి తిరుపతికి బయలుదేరి వెళతారు. గురువారం మధ్యాహ్నం రెండున్నరకు స్థానిక ప్రజాప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం సభ్యులు సమావేశం అవుతారు. అనంతరం వాణిజ్య, వ్యాపారవర్గాలతో తిరుపతిలో సమావేశం నిర్వహిస్తారు. తిరిగి ఈ నెల 18వ తేదీ తెల్లవారుజామున వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఈ బృందం ఢిల్లీకి బయలుదేరి వెళుతుంది.

# వాణిజ్య యుద్ధం ప్రపంచ యుద్ధంలా పెరిగింది



మొదటిపేజీ తరువాయి

చైనా దిగుమతులపై అమెరికా 245% వరకు సుంకాలను విధించింది. చైనా ప్రతీకార వాణిజ్య చర్యలకు ప్రతిస్పందనగా వైట్ హౌస్ ప్రకటన చేసింది.అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. అది సాయుధ పోరాటం కాకపోయినా, అంతే తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. సాయుధ పోరాటం పరిపాలనా సమస్యలను కలిగిస్తుంది, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది, ప్రజలు తమ ఉద్యోగాలను కోల్పోతారు, అనేక రంగాలు కూలిపోతాయి మరియు కొత్త రంగాలు ఉద్భవిస్తాయి, అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూలిపోతాయి, ప్రపంచంలోని దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయి, ఉత్పత్తి ప్రభావితమవుతుంది మరియు ఎగుమతులు మరియు దిగుమతులు ప్రభావితమవుతాయి. ఇవన్నీ సాయుధ పోరాటంలోనే కాకుండా, ట్రంప్ ప్రారంభించబోయే వాణిజ్య యుద్ధంలో కూడా జరిగే ప్రమాదాలు. దుష్ప్రభావాలు ఒకటే.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడానికి ఇదే కారణం. ప్రపంచంలోని చాలా దేశాలపై ఆయన వాణిజ్య యుద్ధం ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలపై 10% ప్రాథమిక పన్ను విధించబడుతుంది. ఈ కొత్త ప్రతీకార సుంకంతో, యూరోపియన్ యూనియన్ 20 శాతం రేటును ఎదుర్కొంటుంది మరియు చైనా 34 శాతం సుంకాన్ని ఎదుర్కొంటుంది. భారతదేశంపై 26 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం పన్ను విధించనున్నారు. అత్యధిక పన్ను రేట్లు కంబోడియాపై 49%, వియత్నాంపై 46% మరియు శ్రీలంకపై 44%. చైనాపై 34%, యూరోపియన్ యూనియన్‌పై 20%, జపాన్‌పై 24% సుంకాలు ప్రకటించబడ్డాయి.

**చైనాపై పన్ను**

అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాపై సుంకాలను పెంచుతూనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలపై సుంకాలను ట్రంప్ 90 రోజుల పాటు నిలిపివేశారు. అమెరికా వస్తువులపై చైనా 34% సుంకాన్ని విధించగా, దానికి ప్రతిస్పందనగా అమెరికా చైనా ఎగుమతులపై 104% సుంకాన్ని ప్రకటించింది. అమెరికా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై 10% నుండి 50% వరకు సుంకాలను విధిస్తుంది. చైనా వస్తువులపై 34% ం 104% పన్ను విధించబడుతుంది. 2025 ఏప్రిల్ 10 నుండి అమెరికా వస్తువులపై చైనా 34% సుంకాన్ని విధిస్తోంది. చైనా తన వైఖరిని మార్చుకోకపోవడంతో ట్రంప్ చైనా వస్తువులపై సుంకాలను 104%కి పెంచాలని ఆదేశించారు.

అమెరికా ఇప్పుడు చైనా దిగుమతులపై 245% వరకు సుంకాలను విధించింది. చైనా ప్రతీకార వాణిజ్య చర్యలకు ప్రతిస్పందనగా వైట్ హౌస్ ఈరోజు ఈ ప్రకటన చేసింది.

**ఈ చర్య ఎందుకు?**

కారు, సెమీకండక్టర్ మరియు ఏరోస్పేస్ పరిశ్రమలలో ఉపయోగించే కొన్ని అరుదైన భూమి మూలకాలు మరియు ఖనిజాల ఎగుమతిని చైనా పూర్తిగా నిలిపివేసింది. క్షిపణులు, విండ్ టర్బైన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు ఏరోస్పేస్ పరిశ్రమలో ఉపయోగించే 90 శాతం వస్తువులను చైనా నిషేధించింది. ఈ ఉత్పత్తులను చైనా నుండి ఎగుమతి చేయబోమని ప్రకటించారు. అందరికీ స్పష్టంగా చెప్పాలంటే%ొ% ఇప్పుడు కార్లు ఉన్నాయి. ఇందులో సెమీకండక్టర్లను ఉపయోగిస్తారు. దీని తర్వాత ట్రంప్ ఈ చర్య తీసుకున్నారు.

## హిందూ ట్రస్టుల్లో ముస్లింలను నియమిస్తారా?

**'వక్ఫ్' కేసు విచారణలో సుప్రీంకోర్టు**




వక్ఫ్ చట్ట సవరణ కేసులో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. వివాదాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం విచారణ జరిపింది.పిటిషనర్ల తరపున తొలుత వాదనలు వినిపించిన కపిల్ సిబల్, వక్ఫ్ సవరణ చట్టంలోని అనేక నిబంధనలు ఆర్టికల్ 26ను ఉల్లంఘించేలా ఉన్నాయని సుప్రీంకోర్టుకు తెలిపారు. అనంతరం వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎంతో కసరత్తు చేశాక వక్ఫ్ సవరణ చట్టాన్ని రూపొందించినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై జేపీసీ 38 సమావేశాలు నిర్వహించినట్లు వివరించారు. సుమారు 98.2లక్షల విజ్ఞప్తులను పరిశీలించిందన్నారు. వక్ఫ్ బిల్లును పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ, హిందూ ట్రస్టుల్లో ముస్లింలను నియమిస్తారా? అని ప్రశ్నించారు. వందల ఏళ్ల నాటి వక్ఫ్ ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోని కొన్ని నిబంధనలపై స్టే ఇవ్వనున్నట్లు తెలిపిన ధర్మాసనం, గురువారం మధ్యంతర ఉత్తర్వులను ప్రకటించినున్నట్లు పేర్కొంది.

# క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి

**ఆర్ కృష్ణయ్య**
**కాంట్రాక్ట్ లెక్చరర్స్ ను పర్మినెంట్ చేస్తే ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందులు ఏమిటి**
**ప్రొఫెసర్ హరగోపాల్**
**అధ్యాపకుల డిమాండ్లను పరిష్కరించడంలో గత పాలకుల నిర్లక్ష్యం**
**కూనంనేని సాంబశివరావు**




**ముషీరాబాద్,తెలంగాణ సేన న్యూస్ :** కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్య పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగ క్రమబద్ధీకరణ కొరకై వెంటనే నిర్ణయం తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రంలో ఏదైనా మాట్లాడాల్సి వస్తే మాట్లాడుతానని, పార్లమెంట్లో ఈ సమస్యను లేవనెత్తుతా నని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తలుచుకుంటే ఎటువంటి చిక్కులు రావని, న్యాయపరమైన అడ్డంకులు కూడా ఉండవని ఒకవేళ అటువంటిది ఏదైనా ఉంటే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్ అధ్యక్షతన బుధవారం ఇందిరా పార్క్ ధర్నాచౌక్ లో మహా ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జాజుల శ్రీనివాస్ గౌడ్, ఓయూ ప్రొఫెసర్ కాసిం హాజరై మాట్లాడారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ ను పర్మినెంట్ చేస్తే ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందులు ఏమిటని ప్రొఫెసర్ హరగోపాల్ ప్రశ్నించారు. 1990 లో మొదలైన కాంట్రాక్ట్ వ్యవస్థ అనేక మంది జీవితాలను ఆగం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు ఈ కాంట్రాక్ట్ వ్యవస్థ అనేదే పెద్ద మోసమని, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అందర్నీ వన్ టైం సెటిల్మెంట్ కింద రెగ్యులరైజ్ చేసి, కాంట్రాక్ట్ వ్యవస్థ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఈ వ్యవస్థ పట్ల సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా ఉన్నా క్రమబద్ధీకరణ విషయంలో వెనకడుగు దేనికని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పాలక పక్షాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా విద్యాబుద్ధులు చెప్తున్న ప్రొఫెసర్లు రోడ్డు ఎక్కడం సరికాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సమస్యలను పరిష్కరించి అండగా ఉండాలని సూచించారు. లేనిపక్షంలో వీరితో కలిసి ఐక్యంగా ఉంటూ ఉద్యమాలు చేపడతామని తెలిపారు. మధుసూదనాచారి మాట్లాడుతూ మీ లక్ష్యం నెరవేరే వరకు ఉద్యమాన్ని ఆపవద్దని మీ వెంట ఎప్పటికీ ఉంటూ పోరాడతానని చెప్పారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు చాలీచాలని జీతాలు ఇస్తే ఎలా సర్దుబాటు అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి న్యాయం చేసి వీరిని రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు కూడా ఒక్క తాటిపైకి వచ్చి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆ డెలిగేషన్ ద్వారా ప్రభుత్వాన్ని కలవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి యూనివర్సిటీ కాంట్రాక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరశురాం, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ రవి, డాక్టర్ చీర రాజు, కరుణాకర్, సురేష్ నాయక్, నారాయణగుప్త, గంగా కిషన్, శ్రీధర్ రెడ్డి, రామలింగం, భూమయ్య, వినిత పాండే, సురేష్, రవి, రేష్మారెడ్డి, జోష్న, సునీత తో పాటు తెలంగాణలోని 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.




.హైదరాబాద్ లోని ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం (ఏపీసీజే), 2025%-%26 విద్యా సంవత్సరానికి జర్నలిజం కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు.

ప్రభుత్వ గుర్తింపు పొందిన ఈ కోర్సులకు అర్హత ఉండి, జర్నలిజంపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు.

**కోర్సు- వివరాలు :** పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం (పీజీడీజే): 12 నెలల కాల వ్యవధి ఉంటుంది. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ పాసైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

డిప్లొమా ఇన్ జర్నలిజం (డీజే): 6 నెలల కాల వ్యవధి ఉంటుంది. ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పాసై ఉంటే సరిపోతుంది.

డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం (డీటీవీజే): 6 నెలల కాల వ్యవధి ఉంటుంది. డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ జాబ్స్ కి దరఖాస్తు చేసుకోవచ్చు.

సర్టిఫికెట్ కోర్సు ఇన్ జర్నలిజం (సీజే) : కోర్సు 6 నెలల కాల వ్యవధి ఉంటుంది. పదో తరగతి పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుకు చివరి తేది: ఏప్రిల్ 19, 2025

అడ్మిషన్లకు చివరి తేది: ఏప్రిల్ 28, 2025

**కోర్సులు చేసే విధానం :** ఈ కోర్సులను రెగ్యులర్ గానూ, కరస్పాండెంట్ పద్ధతి (దూర విద్య) లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్ లైన్ తరగతులు సౌకర్యం ఉంటుంది. ఇంటి వద్ద నుంచే లైవ్ క్లాస్ లు వినొచ్చు. తెలుగు లేదా ఇంగ్లిష్ ను బోధనా మాధ్యమంగా ఎంపిక చేసుకోవచ్చు. ఇప్పటికే ఆన్ లైన్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయి.

బోధనా మాధ్యమం: తెలుగు మరియు ఇంగ్లీష్

నోటిఫికేషన్ పూర్తి సమాచారం కోసం కళాశాల వెబ్ సైట్ ( www.apcj.in )ను సందర్శించవచ్చు. లేదా ఫోన్ ద్వారా (మొబైల్: 98485 12767బీ 83415 58346 ల్యాండ్ లైన్: 040-79610940) నెంబర్లలో సంప్రదించవచ్చు.

**నోటిఫికేషన్ ముఖ్య సమాచారం :** దరఖాస్తుకు చివరి తేది: ఏప్రిల్ 19

**అడ్మిషన్లకు చివరి తేది :** ఏప్రిల్ 28.

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం




**హైదరాబాద్,తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ కంచర్ల బద్రి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి,టి యు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, ఓయు జేఏసీ నాయకులు మాందాల భాస్కర్, స్టాలిన్, వీరస్వామి, చాగంటి రాములు విజయ్ ఈరెంటి, పెంచాలా సతీష్ , హరినాథ్, కేయు జేఏసీ నాయకులు దుర్గం సారయ్య, పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు అన్వర్, వినోద్, పుట్ట రంజిత్, బలిచక్రవర్తి తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి,డోలక్ యాదగిరి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర చారిత్రాత్మకం అని ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసి తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లిన ఘనత తెలంగాణ విద్యార్థులదనీ తెలిపారు .ఉద్యమంలో ముందు వరుసలో ఉండి లాఠీలకు,తూటాలకు ఎదు రొడ్డి పోరాడింది, ప్రాణ త్యాగాలు చేసింది విద్యార్థులే. మలిదశ తెలంగాణ పోరాటం వెనకడుగు వేసిన ప్రతి సందర్భంలో ఆత్మబలి దానాలతో నిప్పును రాజేసింది, ఉద్యమానికి ఊపిరి పోసింది, ఉద్యమ ద్రోహులను ఉరికిచ్చింది, బరిగీసి కొట్లాడిందీ విద్యార్థి లోకమే అని తెలిపారు.విద్యార్థులు ఉద్యమాన్ని తమ భుజాన వేసుకుని, పాదయాత్రతో తెలంగాణ ప్రతి పల్లెను తట్టి లేపి,కొట్లాడి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారని , కానీ చరిత్రలో విద్యార్థుల త్యాగాలకు దక్కాల్సిన గుర్తింపు, గౌరవం దక్కలేదు అని తెలిపారు.అందాల్సిన ప్రతిఫలం అందలేదు. చదువులను, ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ అస్తిత్వం,ఆత్మగౌరం కోసం, పీడిత ప్రజల విముక్తి లక్ష్యంగా సీమాంధ్ర వలస పాలకుల అధిపత్యానికి వ్యతిరేకంగా, ఆత్మ బలిదానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యార్థి ఉద్యమకారులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ప్రతిపాదించిన డిమాండ్లూ న్యాయమైనవే అని తెలిపారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలనీ, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 26 ఇంటి స్థలం తదితర న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ అంగన్వాడిలో పోషణ పక్షోత్సవాలు



**తెలంగాణ సేన న్యూస్ :** మహిళలు గర్భవతులు అందుబాటులో ఉండే పోషకవిలువలు గల ఆకు కూరలు, చిరుదన్యాలు, పండ్లు తీసుకోవాలని వాటితోనే ఆరోగ్యం అని ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీ లక్ష్మి అన్నారు. బుధవారం పోషణ పక్షోత్వాలలో భాగంగా గజ్వేల్ పట్టణం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ వెములఘట్ లో పౌష్టికాహారం పై చిరుధాన్యాల పై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ముధోల్:16ఏప్రిల్(తెలంగాణసేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ మాజీ ఎం పీపీ అఫ్రోజ్ ఖాన్ తండ్రి సనావుల్లా ఖా న్ ఇటీవలే అనారోగ్యం కారణాలతో మృతి చెందారు.దీంతోబుధవారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భోస్లే నారాయణరావు పటే ల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబీకులకు అన్నారు. ఈయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, ముధోల్,తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, పుండ లిక్, తానూర్ మాజీ ఎంపీపీ చంద్ర కాంత్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్ దుడ్డు ప్రసాద్, నజిమ్,అజీజ్, గోవింద్, రామ్ చందర్ రెడ్డి తోపాటు కార్యక ర్తలు ఉన్నారు

## రబింద్రలో భూ సుపోషన్ కార్యక్రమం



**ముధోల్:16ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** రైతులు వ్యవసాయాన్ని సేంద్రియ పద్ధ తుల ద్వారానే చేస్తే ఆరోగ్యానికి, నేల సంరక్షణగా ఉంటుందని ప్రాంత సహ గ్రామ వికాస్ ప్రముక్ ప్రతాప్,జిల్లా గ్రా మ వికాస్ అధికారి నాగమణి లింగన్న అన్నారు.బుధవారం మండల కేంద్రమై న ముధోల్ లోని రబింద్ర ఉన్నత పా ఠశాలలో భూసుపోషణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం భూ సంరక్షణ గో సంరక్షణ గురించి వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ మాట్లాడుతూ భూమిని సంరక్షించుకోవాల్సిన బాధ్య త అందరి పైన ఉందన్నారు.మనల్ని భూమాత ఎంతో భరిస్తుందని అలాం టి భూమాతను ప్రొద్దున్నే నమస్కరించాలన్నారు.గోవును సంరక్షించుకో వాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నా రు.గో ఆధారిత వ్యవసాయాన్ని పూను కోవాలని రసాయనిక మందుల వాడ కాన్ని తగ్గించాలని పేర్కొన్నారు. సేం ద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యం ప్ర కృతిని రక్షించుకోవచ్చు అన్నారు. అ నంతరం ముఖ్య అతిథులను ఘనం గా శాలువాతో సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సుకు భారీగా తరలిరండి

**జడ్చర్లలో రేపు భూభారతి అవగాహన సదస్సు**
**హాజరుకానున్న జిల్లా కలెక్టర్,భూమి సునీల్**
**రైతులు భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపు**



**జడ్చర్ల, తెలంగాణ సేన :** రాష్ట్రంలో భూమి సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడానికి జడ్చర్లలో గురువారం అవగాహన సదస్సును ఏర్పాటు చేసామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ సదస్సుకు రైతులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో సాగించిన అరాచకాలకు చరమగీతం పాడుతూ, ధరణిలో ఉన్న లోపాలన్నింటినీ సరిదిద్ది ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చిందని చెప్పారు. గతంలో ధరణి ఉన్నప్పుడు ఉన్న నియమనిబంధనలు సడలించడంతో పాటుగా భూ సంబంధిత సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలోపుగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటోందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ధరణిలో ఉన్న లోపాలను అవకాశంగా తీసుకొని అక్రమార్కులు భూములను కబ్జా చేయడంతో పాటుగా వాస్తవంగా హక్కులు కలిగిన వారికి అన్యాయం చేసి లక్షల కోట్లు కొల.

## గజ్వేల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా జగదేపూర్ మండలం అల్ రాజ్ పేట్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది కందుకూరి కరుణాకర్ బార్ అసోసియేషన్ ఆఫ్ గజ్వేల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ ఆఫ్ గజ్వేల్ లో ఎలక్షన్స్ 2025 -26 కు కొనసాగుతున్నదున బుధవారం మరికంటి శ్రీనివాస్ న్యాయవాదిపై అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు అనంతరం గజ్వేల్ అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక చేతుల మీదుగా ప్రమాణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ముందుగా ఈ అవకాశం ఇచ్చిన గజ్వేల్ అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే నాతోపాటు న్యాయవాదులకు సీనియర్ జూనియర్లకు తెలియజేయునది ఏమనగా ఇలాంటి పెద్దల సహకారం కోరుకుంటూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఎలాంటి గొడవలు జరగకుండా అందర్నీ కలుపుకొని విధంగా నడుచుకుంటానని తెలియజేస్తున్నారు అనంతరం సహచర న్యాయవాదులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## రైతుల కోసం చలివేంద్ర కేంద్ర ప్రారంభం



**చండూరు ఏప్రిల్ 16 తెలంగాణ సేన:** ధాన్యం కొనుగోలు కేంద్రంలో వద్ద రైతుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని నల్లగొండ డిసిసిబి డైరెక్టర్, ఎఫ్ ఎ సి ఎస్ చైర్ పర్సన్ కోడి సుష్మా వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని కస్తాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో టీ ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని రైతులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో చల్లని త్రాగు నీరుతో చలి వేంద్ర అందుబాటులో ఉంటుంది అని వారు తెలిపారు మరియు మా %ఖీూజూ% కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్ర ఏర్పాటు చేసిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, కార్యక్రమం అనంతరం డిసిసిబి జిల్లా డైరెక్టర్, చండూరు రైతు సేవా చైర్ పర్సన్ కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న %ఖీూజూ% వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాస్, కట్ట బిక్షం,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్వాయి అమరేందర్ రెడ్డి , లక్ష్మీ , భూతరాజు ఫణి ,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి వెంకట్ రెడ్డి , పిన్నింటి నరేందర్ రెడ్డి , నకిరేకంటి లింగస్వామి గౌడ్ ,భూతరాజు శ్రీహరి,మరియు రైతులు పాల్గొన్నారు.

## నెలలు దాటుతున్నయ్ డబ్బులు ఇవ్వండి సార్

**గత సంవత్సరం పెండింగ్ డబ్బులు చెల్లించాలని కూలీలు ఆందోళన**



**బాసర తెలంగాణ సేన ఏప్రిల్ 16 :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో కీర్గుల్( కె )జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వేతనాల కోసం నెల రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. ఎంతో ఎండలు మండుతూ కష్టపడి పొడవు 6 ఫీట్లు అడ్డం ఐదు ఫీట్లు 5 తవ్వుతూ . కూలీ పనులు చేసిన డబ్బులు రాకపోవడం వలన నిరుపేద కుటుంబమునకు తినడానికి తిండి లేక కూలి పనికి పోయి జీవనం సాగించేవారు డబ్బులు పడక ఇబ్బంది పడుతున్నారు గత సంవత్సరం ఒక్కొక్కరికి మూడు వారాలు డబ్బులు పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి హామీ పథకం పనులపైనే ఆధారపడ్డారు. జనవరి మొదటి వారం నుంచి చెరువులు, ఇతర సాగునీటి వనరుల్లో పూడికతీత పనులు చేస్తుండగా, ఇంతవరకు ఒక్కసారి కూడా కూలి డబ్బులు బ్యాంకు ఖాతాల్లో పడలేదని వాపోతున్నారు.ఉపాధి హామీ పథకం కూలీలకు డబ్బులు సకాలంలో అందకపోవడం వలన వారు ఆందోళన చెందుతున్నారు. కొన్ని నెలల నుండి కూలీలు చేసిన పనికి డబ్బులు రాలేదు అని, వారి కుటుంబాలు ఆకలితో ఇబ్బందులు పడుతున్నాయని వారు ఆవేదన చెందుతున్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించబడుతున్నప్పటికీ, కూలీల వేతనాలు సకాలంలో అందక, పేద కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. గత సంవత్సరంలో ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు వారాల డబ్బులు ఇప్పటివరకు చెల్లించకపోవడంతో. టి ఏ రాజు. ఫీల్డ్ ఆఫీసర్ . డబ్బుల కోసం ఎదురుచూస్తున్నామని కూలీలు అడుగుతున్నారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు కూడా మందగించాయని.తెలంగాణ సేన పత్రిక. పేర్కొంది.ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు గిట్టుబాటు కూలీ రావడం లేదని, వారికి రోజుకు 179 రు మాత్రమే వస్తుందని తెలంగాణ సేన పత్రిక. తెలిపింది. పనులు త్వరగా చేయించినా, కూలీ డబ్బులు సకాలంలో అందకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి కూలీల వేతనాలు సకాలంలో అందాలని వారు కోరుతున్నారు, మరియు వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## గుడిసెల హక్కులే మానవ హక్కులు గుర్తించి హక్కులు కల్పించాలి ఉద్యమకారులు



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట టౌన్ పాత ఎంఆర్ఓ ఆఫీ న్ ఆవరణలో నేటికీ23వ రోజు కుచేరినరిలే నిరాహార దీక్షలు దీక్షలకు సభాధ్యక్షులుగా మునిగే యాకూబ్ వ్యవహరించగా ముఖ్య అతిథులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడు 23వరోజుకుచేరినరిలే నిరాహార దీక్షలు ప్రారంభించి దీక్షలు ఉద్దేశించిలిమాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ భూ పోరాటం గుడిసెల ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగుతుంది నర్సంపేటపట్టణంలవరంగల్ లిరోడ్లోని813 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నిలువ నీడలేనినర్సంపేట నియోజకవర్గంలోని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలు గూడు లేని వారికి గూడు కోసం 813 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసినారు. వారి పక్షాన ఎంఎస్పీపార్టీ డి పి టి పి ఎస్ ఉద్యమం చేస్తుంది.. నాలుగు సంవత్సరాలుగా గుడిసెల కోసం భూ పోరాట ఉద్యమం ప్రయాణంలో. అడ్డంకులు అవరోధాలు కష్టాలు, నష్టాలు నిందలు ఎన్ని ఎదురైనా వాటన్నిటిని తట్టుకొనిగుడిసెలహక్కులే మానవ హక్కులను నిల్వ నీడలేని ప్రజలకోసం గుడిసెల పోరాటం పేదల అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తిప్రజల కోసం హక్కుల కోసం రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.అంబేద్కర్ నగర్ గరీబబస్తి కి కరెంట్ ఇంటి నెంబర్లు రోడ్లు నీళ్ల సౌకర్యం కల్పించారు.గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలివారికి పట్టాలి అనే డిమాండ్స్ తో నర్సంపేట పాతఎంఆర్ఓ ఆఫీస్ ఆవరణలో 23 రోజులు రిలే నిరాహార దీక్ష కొనసాగించడం జరుగుతుంది. దీక్షలకు సంఘీభావం ప్రజాసంఘాలువామపక్షపార్టీలు పార్టీలు రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.గుడిసె వాసులహక్కులే మానవ హక్కులను గుర్తించి హక్కులు కల్పించాలి.దీక్షలో కూర్చున్న ఉద్యమ ప్రతినిధులు పాలు చారి లావణ్య ఆరోగ్యం లిసదన్న. రత్నం. సుధాకర బిక్షపతి. యాకోబు. చారి గుంపుల మాలతి లత ప్రమీల లలిత విజయ సారమ్మాలభాగ్యమ్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ం

## క్రమశిక్షణ, ఐకమత్యానికి మారుపేరు ఎన్ సి సి






**నర్సంపేట తెలంగాణ సేన :** 10 (టి) బెటాలియన్, వరంగల్ ఎన్సిసి యూనిట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన తమ పాఠశాల విద్యార్థులకు %ూూ% సర్టిఫికెట్ ప్రధానం చేసినట్లు విజ్ డమ్ హై స్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 సంవత్సరాల శిక్షణ అనంతరం డ్రిల్, రాత పరీక్షలో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. ఎన్ సీ సీ 10(టీ) బెటాలియన్, వరంగల్ విభాగంలో 32 పాఠశాలల నుండి 1500 మంది కేడేట్లు పాల్గొనగా విజ్ డమ్ హై స్కూల్ 10 వ తరగతికి చెందిన టి. సాయితేజ, డి. ఉదయ్, ఎం. అన్వేష్ లు తొలి మూడు స్థానాల్లో నిలవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ సి సి అధికారి హవాల్దార్ నిఖిల్ మరియు సంతోష్ మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తద్వారా దేశభక్తి పెంపొందించబడుతుందని, ఈ సర్టిఫికెట్ ద్వారా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు సైతం పొందవచ్చని వారు పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు పై చదువుల్లో తమ ప్రతిభను చూపుతూ భవిష్యత్తులో మరింతగానో రాణించాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ జహంగీర్ గారు మాట్లాడుతూ ఎన్ సి సి లో విద్యార్థులు ఎన్నో విషయాలను నేర్చుకున్నారని, ఆ విషయాలను జీవితాంతం తాము అమలు పరచాలని శిక్షణ పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. తమ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఉప్పు హనీ ఢిల్లీలో పాల్గొనే ఆర్మీ పరేడ్ వరకు తన వంతు ప్రయత్నం చేయడం గమనార్హమని ఎన్ సి సి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, పీఈటీలు రియాజుద్దీన్, రాజేష్, ఇన్చార్జీలు హారిక, అరుణ, యాస్మిన్, కుమారస్వామి లతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలి పంజాకు గురికాకుండా



సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలి వాతావరణం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సిరావడం వల్ల.. ఈ కాలంలో గర్భిణులు నీళ్లు తక్కువగా తాగుతుంటారు. దాంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. అయితే, గర్భిణుల్లో డీహైడ్రేషన్ చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. శరీరంలో తగినంతగా నీటి స్థాయిలు లేకపోతే.. ఉమ్మనీరు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిస్థితి అలాగే కొనసాగితే.. ముందస్తు డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి.. ఏ కాలమైనా తగిన మోతాదులో నీళ్లు తాగడం మంచిది. ఈ కాలంలో చర్మం పొడిబారడం సహజం. ఇక గర్భిణుల్లో పొట్ట పెరిగేకొద్దీ చర్మం సాగుతూ ఉంటుంది. దాంతో చర్మం పగిలి.. ఆ ప్రదేశంలో దురద పెడుతుంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అందుకే.. వైద్యుల సూచన మేరకు ప్రత్యేక క్రీములు, లోషన్లు, నూనెలు రాసుకోవాలి. రోజుకు ఒకటి రెండుసార్లు పొట్ట భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవడంతోపాటు చర్మం తేమగా ఉంటుంది. ప్రసవం తర్వాత స్ట్రెచ్‌మార్క్స్ రాకుండా కూడా తోడ్పడుతుంది. చలికాలంలో వేధించే మరో ప్రధాన సమస్య.. కీళ్లనొప్పులు. చలి గాలులకు శరీరంలోని రక్తనాళాలు కుంచించుకుపోయి.. రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. దాంతో కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి. గర్భిణులను ఈ సమస్య మరింత ఎక్కువగా వేధిస్తుంటుంది. దీనినుంచి బయటపడేందుకు.. వైద్యుల సలహా మేరకు నిపుణుల ఆధ్వర్యంలో 'అరోమా థెరపీ' చేయించుకోవడం మంచిది. లావెండర్, టీ ట్రీ, యూకలిప్టస్ వంటి నూనెలతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయించుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. శారీరక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక







దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు అపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

### కనువిందు చేసే అందాలు

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

### పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.

### అద్దాల మెరుపులెన్నో

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్‌లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు.

### ప్రౌడ్ బంజారా

చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు. బంజారా కసూతి ప్రయోగంతో బంజారా వస్త్ర శ్రేణికి నగరాల్లో ఆదరణ పెరిగింది. దీంతో తమ వారసత్వ దుస్తు లు ధరించడం కోసం ఆసక్తి చూపడమే కాదు గర్వంగా భావిస్తున్నారు బంజారా అతివలు.

## గజ్వేల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చెన్ రాజ్ పండరి



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు 2025-26 సంవత్సరానికి గాను గజ్వేల్ లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, చెన్ రాజ్ పండరి వరుసగా రెండవ సారి అధ్యక్షునిగా గెలుపొందారు, ఉపాధ్యక్షునిగా పి.నరేష్ చారి , ప్రధాన కార్యదర్శిగా కె.కర్ణాకర్, సంయుక్త కార్యదర్శిగా బింగి భాస్కర్, కోశాధికారిగా బి.ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మొహమ్మద్ అబ్దుల్ గఫర్, సిహెచ్ అశోక్, కే అరవింద్ రెడ్డి, మరియు బి అంజలి అని ఎన్నికల అధికారి వల్లం కొండ శ్రీనివాస్ తెలిపారు.

# సమస్యలు పరిష్కారమవ్వాలి

**పెండింగ్ పనులు పూర్తవ్వాలి**



**తెలంగాణ సేన న్యూస్ :** రైల్వేశాఖ ఉన్నతస్థాయి రివ్యూలో అధికారులకు ఎంపీ %ణ౨%. అరుణ దిశాధ్రేశం మహబూబ్ నగర్ క్యాంప్ కార్యాలయంలో రైల్వేశాఖ అధికారులతో ఎంపీ %ణ౨%. అరుణ ఉన్నత స్థాయి సమీక్ష పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే పనులు, %=ాదీ, =ఖదీ% ల నిర్మాణం, పురోగతిపై రివ్యూ ముఖ్యంగా మహబూబ్ నగర్ లో మోతినగర్, న్యూ గంజ్, %ఙ%గుట్ట, వీరన్నపేట, పోలిటెక్నిక్ కాలేజీ వరకు డబ్లింగ్ పనులు, భూసేకరణ ఇబ్బందులపై చర్చ పార్లమెంట్ పరిధిలోని మహబూబ్ నగర్, దేవరకద్రలలో %=ాదీ%, డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ ఇబ్బందులు, మరి ముఖ్యనంగా తిమ్మసాని పల్లి, బొక్కలోనిపల్లి ప్రాంతాల్లో రైల్వే గేట్ ఇబ్బందులు, %=ాదీ% ఏర్పాటు పై చర్చ అటు మక్తల్ పరిధిలోని దేవరపల్లిలో రైల్వే ట్రాక్ కింద నుంచి పైప్ లైన్ ఏర్పాటు దేవరకద్రలో %=ాదీ ం% కౌకుంట్ల వద్ద %=ఖదీ%, రైల్వే ట్రాక్ పరిధిలోని ఇతర సమస్యలపై కీలక చర్చలు డోకూరు %=ఖదీ% పనుల్లో జాప్యం పై ఆరా స్థానిక ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మార్గాలపై చర్చ మా దృష్టికి వచ్చిన రైల్వే సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామన్న రైల్వే శాఖ అధికారులు ఈ రివ్యూ లో పాల్గొన్న %=ఙా%, మున్సిపల్ కమీషనర్, రైల్వే శాఖ అధికారులు ఈ కార్యక్రమం లో రైల్వే శాఖ అధికారులు సంజయ్ కుమార్, డి జగదీష్, ఎమ్ ఎన్ ఎస్ రాజు తోపాటు మహబూబ్‌నగర్ ఆర్డీవో ఎనుముల.నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ దిలీప్ కుమార్, ఏఈఈ రొక్కేందర్ రెడ్డి, డీఈఈ జైపాల్ రెడ్డి, ఏఈఈ శివానంద్, సర్వేయర్ పి.రాఘవేందర్ తో పాటు పలువురు రైల్వేశాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ



**నర్సంపేట తెలంగాణ సేన :** మృతుడు దాసరి కొమ్మాలు కుటుంబానికి రూ. 49 వేలు అందజేత గురిజాల గ్రామస్తుల ఔదార్యం కనీసం ఇల్లు కూడా లేని కడు నిరుపేద కుటుంబానికి చెందిన నర్సంపేట మండలం గురిజాల గ్రామ వాసి దాసరి కొమ్మాలు ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందగా.. గ్రామానికి చెందిన కొందరు మిత్రులు ఒక బృందంగా ఏర్పడి ఆ కుటుంబానికి రూ. 49 వేలు అందజేసి మానవత్వం చాటారు ఫిబ్రవరి 15న కొమ్మాలు గుండెపోటుతో అకాల మరణం చెందగా... గ్రామానికి చెందిన మర్ద రవీందర్ గౌడ్, గొలనకొండ వేణులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆర్థిక సహాయం కోరగా 5 వేలు, 3 వేలు, 2 వేలు, వెయ్యి, 500 వందల రూపాయలు...ఇలా 72 మంది రూ. 49 వేలు విరాళం అందించి తమ దాతృత్వాన్ని చాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బండారి వెంకటేశ్వర్లు, ఎస్.ఐ., మర్ద రవీందర్, గొలనకొండ వేణు, వీరబోయిన కృష్ణ, దక్క శ్రీనివాస్, మర్ద లక్ష్మణస్వామి, మర్ద అనిల్, గుర్రం అచ్చయ్య, గొడిశాల శ్రీనివాస్, బండారి చందర్, బండారి చిన్న వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి సాంబశివుడు, మంచిక రాజు, పర్స మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈరోజు నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో కామని జ్యోతి-రవీందర్ గార్ల పెద్ద కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణం ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మాజీ కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్ కుమార్ , ములకల వినోద సాంబయ్య,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ నాయకులు లక్కాసు రమేష్, బాణాల శ్రీను, బీరం భరత్ రెడ్డి, పెద్దపెల్లి శ్రీనివాస్, జన్ను మురళి, గోపు మహేందర్ రెడ్డి, దేశి సాయి పటేల్ మచ్చకంటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఇటీవల ప్రారంభించిన వాసవిమాత చలివేంద్రం వద్ద డాక్టర్ లింగం సౌజన్యంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం అని వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం వాసవి మాత చలివేంద్రం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులను అభినందించారు, అనంతరం నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, తోట బిక్షపతి, శివకుమార్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా దాదాపు 10 సంవత్సరాలుగా వాసవి మాత చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి బుధవారం మజ్జిగ, అంబలి పంపిణీ చేయడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరునికి ఉంది

**బానోత్ రూప్ సింగ్ కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి**



**కొత్తగూడ తెలంగాణ సేన :** ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ములుగు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారి సూచనల మేరకు వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వారి నేతృత్వంలో కొత్తగూడ నేడు 16 ఏప్రిల్ 2025 న తాటి వారి వేంపలల్లి మాసంపల్లి తండా గోపాలపురం కార్లయి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకోవాల్సిందుకే ఏఐసీసీ ఉద్యమ కార్యచరణ రూపొందించిందని బిజెపి తప్పుడు విధానాలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల ఇన్చార్జి బానోత్ రూఫ్ సింగ్ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టారు.ప్రతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండలాల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటింటికి భారత రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లావణ్య వెంకన్న జిల్లా నాయకులు బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ కమిటీ నాయకులు నోముల ప్రశాంత్ జిల్లా యూత్ నాయకులు. దాసు ప్రసాద్ క్లస్టర్ తాటి వారి వేంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలు తాటి వసంత కార్లయి గ్రామ కమిటీ అధ్యక్షులు ఇర్ప వెంకన్న మాసంపల్లి తండా గూగుల్ భీమా గోపాలపురం అధ్యక్షులు సుధాకర్ శ్రీను తాటి వారి వేంపల్లి సోలం వెంకన్న కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల పార్టీ అధ్యక్షులు నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## చకచకా కొనసాగుతున్న బిఆర్ఎస్



### రజతోత్సవ సభ ఏర్పాట్లు

**హన్మకొండ తెలంగాణ సేన :** ఈ నెల 27 న వరంగల్ హన్మకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావు , ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, గ్యాదరి బాలమల్లు నాగుర్ల వేంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

# రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి





**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కి ప్రణాళిక ప్రకారం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అత్యధికంగా నిధులు తీసుకరావడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో నిలిచి పోయే విధంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్, సంక్షేమ గురుకులాలు, కళాశాలలు, పాకాల ఆడిటోరేయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నాగిశెట్టి ప్రసాద్, ఎండి పాషా, మండల శ్రీను, దేవోజు సదానందం, శివరాత్రి స్వామి, బండి ప్రవీణ్, పుల్లూరు స్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, పట్టణ ముఖ్య నాయకులు పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, చుక్కా అనిల్, మంద ప్రసాద్, అప్పాల సుదర్శన్, మద్దెల సాంబయ్య, రచ్చ రఘు, దొమ్మటి సంతోష్, రుద్రారపు పైడయ్య, ఎదరబోయిన రామస్వామి, బీరం నాగిరెడ్డి, పైసా ప్రవీణ్, మేడిద శ్రీను, ఆబోతు రాజు, చింతం విజయ రాణి, నాయిని సునీత స్వరూప, ఐలోని శ్రీనివాస్, భయ్యా నారాయణ, తోట సదానందం, దుగ్యాల రాజు, వీరన్న, దేవోజు హేమంత్ , నల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హమాలీ గుడిపాటి సైదులు కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**శాలిగౌరారం,** శాలిగౌరారం గ్రామం లో పేద కుటుంబానికి చెందిన హమాలీ గుడిపాటి సైదులు అనారోగ్యం తో మరణించాడు. బుధవారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైదులు కుటుంబానికి 8 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగే శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, వైస్ ప్రసిడెంట్ సీఎం రెడ్డి, కోశాధికారి వడ్లకొండ బిక్షం, క్లబ్ ప్రతినిధులు ఆకవరం అశోకా చారి, గుండ్ల రామ్మూర్తి, బొడ్డు నగేష్, జోగు శ్రీనివాసులు,నిమ్మల వీరస్వామి, బట్ట చిన సైదులు,తదితరులు పాల్గొన్నారు.సైదులు కుటుంబానికి ఆర్థిక చేసిన ప్రతీ లయన్ మెంబర్ కు కృతజ్ఞతలు..

# ఏవియేషన్ హాబ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతాం

**మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి**






**బనగానపల్లి తెలంగాణ సేన :** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పెట్టుబడి దారులు రాష్ట్రంలో పెట్టుబడుదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరి స్తోందన్న మంత్రి ఆంధప్రదేశ్ ను ఏవియేషన్ హాబ్ గా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు.. నేడు రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సైతం పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ కు తరలి వస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. అందులో భాగంగా నేడు సచివాలయంలోని ఆర్ బీ మంత్రి కార్యాల యంలో పలువురు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని తెలియజేయడం జరిగింది.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పెట్టుబడుదారులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఆసక్తి ఉన్న ఔత్సాహిక పెట్టుబడుదారులు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరడం జరిగింది.ముఖ్యంగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని కలిసి పెట్టుబ డులు పెట్టడానికి ఆసక్తి కనబర్చిన పెట్టుబడుదారుల వివరాలు పేర్కొంటూ మాగ్నం వింగ్స్ సీఈవో అభిరామ్ చావా : ఈవిటోల్స్ డ్రోన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తంగా రూ. 1500 కోట్ల పెట్టుబడుల్లో.. తొలి దశలో రూ. 350 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.\ అరిస్టాటిల్ ఏవియేషన్ అకాడమీ డైరెక్టర్ కెప్టెన్ శిరీష్ : ఎయిర్ క్రాఫ్ట్ సిమ్యూలేటింగ్ ట్రైనింగ్ యూనిట్ రంగంలో రూ. 600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ప్లెయిన్ కంపెనీ డైరెక్టర్ కెప్టెన్ దివ్య : ఈవిటోల్స్ ఎయిర్ టాక్సీ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తంగా రూ. 1200 కోట్ల పెట్టుబడుల్లో.. తొలి దశలో రూ. 270 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉన్నారు. భారత్ ఏవియేషన్ డైరెక్టర్ జోసఫ్ పొన్నుస్వామి దాస్ : ఏవియేషన్ సెక్టార్ లో మెయింటెనెన్స్ - రిపేర్స్ ఓవర్ హాల్ ఎమ్మార్వో స్థాపనకు కొరకు ముందుకు రావడం సంతోష దాయకమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 17 - 04 - 2025

# రాష్ట్రపతి ఆమోదానికీ కాలావధి

గవర్నర్ అనేది రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి తలమానికంగా, రాజ్యాంగ పరిరక్షణను పర్యవేక్షించాల్సిన నామమాత్రపు పదవిగా ఉంటుందనేది ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. అంతకన్నా ఎక్కువా కాదు, తక్కువా కాదు. గవర్నర్ అనేది రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి తలమానికంగా, రాజ్యాంగ పరిరక్షణను పర్యవేక్షించాల్సిన నామమాత్రపు పదవిగా ఉంటుందనేది ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. అంతకన్నా ఎక్కువా కాదు, తక్కువా కాదు. మంత్రిమండలి సలహా మేరకు గవర్నర్ నిర్ణయాలు తీసుకుంటారనేది ఆచరణలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానిదే తుది మాట అని చెప్పకనే చెప్పడం. కానీ గవర్నర్లు కేంద్ర అధికార పార్టీకి తాబేదార్లుగా, ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను వేధించే అనధికార కేంద్రాలుగా తయారుకావడం మనం చూస్తున్నాం. ఇటీవల తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి వివాదం చిలికిచిలికి గాలివానగా మారడం, సుప్రీంకోర్టు గడప తొక్కడం తెలిసిందే. తమిళనాడు గవర్నర్ కేసులో బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడానికి సంబంధించి సుప్రీంకోర్టు కాలావధి నిర్ణయించడం గురించి ఇదివరకే చెప్పుకొన్నాం. తాజాగా రాష్ట్రపతికి నివేదించే బిల్లులపైనా స్పష్టతను ఇచ్చింది.గవర్నర్ తన పరిశీలనకు పంపే బిల్లుల విషయంలో మూడు మాసాల్లోగా ఏదో ఒక నిర్ణయం రాష్ట్రపతి తీసుకోవాలని గడువు విధించింది. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో కాలావధి అనేది లేకపోవడం వల్ల నిరవధికంగా బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయే పరిస్థితి ఎదురవుతున్నది. అంటే ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలకు కేంద్రం మోకాలడ్డు పెట్టడం జరుగుతున్నది. ఇది సమాఖ్యవాదానికి గొడ్డలిపెట్టు తప్ప మరొకటి కాదు. ఏ విషయంలోనూ అతి చేయొద్దు అనే నీతి గవర్నర్లకూ వర్తిస్తుందని ఈ తీర్పు తేల్చిచెప్పింది. ఈ తీర్పు అత్యంత కీలకమైందే కాకుండా చరిత్రాత్మకమైంది కూడా. నిరవధికంగా బిల్లును తొక్కిపెట్టడం రాజ్యాంగం నిర్వచించిన నిష్పాక్షిక విధి నిర్వహణ సూత్రాన్ని ఉల్లంఘిస్తుందని సర్వోన్నత న్యాయస్థానం తీర్మానించడం విశేషం. సుదీర్ఘ పర్యవసానాలకు దారితీసే మరో రెండు కీలక నిర్ణయాలు సుప్రీంకోర్టు కూడా చేసింది. ఒకటి, నిర్ణీత కాలావధిలో రాష్ట్రపతి నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వాలు పిటిషన్ దాఖలు చేయాలని సూచించడం. రెండు, గవర్నర్ నివేదించే బిల్లులపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని రాష్ట్రపతి తీసుకోవాలని చెప్పడం.గవర్నర్ల వ్యవస్థ హద్దుమీరిన కారణంగా చివరికి రాష్ట్రపతి నిర్ణయాధికారాల దాకా పోవాల్సిన అవసరం ఏర్పడిందన్న మాట. అయితే, రాజ్యాంగంలో లేని అంశాలను సుప్రీంకోర్టు సూచించడం న్యాయవర్గాల్లో సహజంగానే చర్చాంశం అవుతున్నది. కేంద్రంపై విమర్శలు రాకుండా ఉండేందుకు ఈ మార్గమే శరణ్యమని సుప్రీంకోర్టు తెలిపింది. గవర్నర్‌కు బిల్లులపై నిరంకుశ 'వీటో' అధికారం ఉండదన్న సూత్రం రాష్ట్రపతికీ వర్తిస్తుందనేది సుప్రీం కోర్టు తీర్పు సారాంశం. నిర్ణీత గడువు తర్వాత గవర్నర్ ఆమోదం లభించకపోతే బిల్లులకు రాజముద్ర పడినట్టుగానే భావించాలన్న మరో కీలక నిర్ణయం దేశ చరిత్రలోనే ఓ అసాధారణ ఘట్టానికి తెరతీసింది. ఈ ఆదేశాల ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం పది బిల్లులను గవర్నర్ సంతకం లేకుండానే చట్టాలుగా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేసింది. ఇది దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అపూర్వ, అసాధారణ ఘట్టమని చెప్పాలి. కేంద్ర-రాష్ట్ర తగాదాలో ప్రస్తుతానికి తమిళనాడు విజయం సాధించింది. నిజానికిది సమాఖ్యవాదానికి లభించిన విజయంగా భావించాలి.

# పా'వనజీవి' రామయ్య పచ్చదనం



పచ్చదనం హరించుకుపోయి భూమికి జ్వరం వస్తున్నదని మనిషి గ్రహించేసరికే కాలయాపన జరిగిపోయింది. గొడ్డళ్లు తమ పని కానిచ్చాయి. చెట్లు కూలుతున్న దృశ్యం భూతల్లి నిరంతర పీడకలగా మారింది. శిథిల వనాల సాక్షిగా ఎన్నో జీవజాతులకు మరణశాసనం లిఖించబడింది. అవతారం చాలించి అంతర్ధానమయ్యాయి. భూమిని ఉగ్రతాపం ఉడికిస్తున్నది. మంచుకొండలు కరిగి ఎడారుల్లోకి ఇంకిపోతున్నాయి. ఒడిలో ఆడుకునే పాప రేపటి వసంతం, గ్రీష్మంలో మాడిపోతున్నది. ఇలాంటి దుర్భర, దుస్సహ వాతావరణంలో చెట్టు భుజం తట్టినవాడు 'వనజీవి' రామయ్య. నిలువెల్లా హరిత సందేశాన్ని మోసిన 'ఎా వ న జీ వి ' రామయ్య. మొక్కలు నాటడమే మనిషికి మోక్షమార్గమని చాటిన హరిత తపస్వి వనజీవి రామయ్య. 'ఎవరో తోడు వస్తారని' ఆయన ఎన్నడూ ఎదురుచూడలేదు. 'నాతో ఏమవుతుందిలే' అని ఆయన ఎప్పుడూ నిరుత్సాహ పడలేదు. 'ఏక్లా చలోరే' అంటూ ఒంటరిగానే సాగిపోయాడు. తన వేళ్ల సత్తాను నమ్ముకున్నాడు. మట్టిని బుజ్జగించి, విత్తును లాలించి, కాలచక్రాన్ని వెనుకకు తిప్పే సాహసానికి పూనుకున్నాడు. బతుకుబాట పొడవునా పచ్చదనాన్ని పరిచాడు. ముడుచుకుపోతున్న హరితావరణాన్ని 'భయం లేదు.. నేనున్నాన'ని వేలుపట్టి ముందుకు నడిపించాడు. చెట్టుకు మనిషి చేసిన గాయానికి కట్టు కట్టాడు. సిసలైన చుట్టమయ్యాడు. తానే ఒక చెట్టయ్యాడు. తన అడుగుజాడలను చెట్ల నీడలు వెంబడించాయి. మట్టిలోకి తన వేళ్లను పంపించి, శాఖల్ని ప్రసరించి, ఆకుపచ్చని జెండాలను ఎగురవేశాడు. చెట్టుకు పెట్టని కోటగోడగా మారినవాడు రామయ్య. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని చాటినవాడు వనజీవి రామయ్య.రామయ్యకు 'వనజీవి' అనేది ఎవరో తొడిగిన కీర్తి కిరీటం కాదు. మట్టిలో నుంచి విత్తు మొలకెత్తినంత సహజంగా అమరిన పచ్చని ఆకుల తలపాగా అది. ఆయన దండల కోసం, దండాల కోసం ఆగిచూసే రకం కాదు. బిరుదుల కోసం వెంపర్లాడని అరుదైన జాతిమొక్క. అయినా అవార్డులు వెతుక్కుంటూ వచ్చాయి. తమనుతాము గౌరవించుకున్నాయి. ఇన్ని చేసిన రామయ్య ఓ అతి సామాన్యుడు. నీలాంటి, నాలాంటి మామూలు మనిషే. కానీ, కార్యదక్షతలో అసామాన్యుడు. హరిత దీక్షలో ఆదర్శమూర్తి. అవును, ఇప్పుడు రామయ్య లేడు. ప్రకృతి నేర్పిన గుణపాఠాన్ని తిరగరాసే 'బడిపాఠ'మయ్యాడు. మన చేతిలో మొక్కను పెట్టి ఆయన వెళ్లిపోయాడు. దానిని ఎలా చూసుకోవాలో తన జీవితమే పాఠంగా మనకు బోధించినవాడు. ప్రకృతి ప్రేమికుడు వనజీవి కృషిని అర్థం చేసుకుని అందరమూ ఆచరిస్తే అదే తనకు అసలైన నివాళి. భూమినిండా ఆకుపచ్చని జ్యోతులను వెలిగిద్దాం పద. భూమాతకు హరితహారాలు వేద్దాం ఇక. చెట్టే తన శ్వాస. చెట్టే తన సందేశం. అతడిప్పుడు భూమిని చీల్చుకొని మొలకెత్తుతున్నాడు. ఆకుల నవ్వుల్లో గలగలలాడుతున్నాడు. ధన్యజీవి రామయ్య.

# మీడియా ముసుగులో కుట్రలు



రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అస్తిత్వాన్ని , ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటి చెప్పేలా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్ఠ చర్యల వల్ల ఈ మీడియా సంస్థలు వెనక్కి తగ్గక తప్పలేదు. అయినప్పటికీ దాదాపు దశాబ్ద కాలం పాటు ఈ తెలంగాణ ద్రోహులంతా నివురుగప్పిన నిప్పులాగానే ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకోవడంలో పలు రాజకీయ పార్టీల కుట్రలకు, కుతంత్రాలకు ఏ మాత్రం తీసిపోకుండా తన వంతు పాత్ర పోషించింది ఓ వర్గం మీడియా. తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపించడం మొదలుకొని ఉద్యమాన్ని తప్పుబట్టే ప్రశ్నలు రాసిచ్చి అడిగించడం దాకా అన్ని ప్రయత్నాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ప్రతి పోరాటాన్నీ పత్రికల్లో, చానళ్లలో కనిపించకుండా అణచిపెట్టిన సందర్భాలకు లెక్కే లేదు.రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అస్తిత్వాన్ని , ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటి చెప్పేలా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్ఠ చర్యల వల్ల ఈ మీడియా సంస్థలు వెనక్కి తగ్గక తప్పలేదు. అయినప్పటికీ దాదాపు దశాబ్ద కాలం పాటు ఈ తెలంగాణ ద్రోహులంతా నివురుగప్పిన నిప్పులాగానే ఉన్నారు. ఇప్పుడు అధికార మార్పిడి జరిగిన మొదటి రోజు నుంచీ ఇన్నేండ్లు దాచుకున్న అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. 'ఇసుంట రమ్మం టే ఇల్లంతా నాదే' అంటున్నారు. పూటకో కొత్త కుట్రతో తెలంగాణను దోచుకొని ఆగం చేయడమే తక్షణ కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అడవి, వన్యప్రాణి పరిరక్షణ నుంచి కేవలం రాజకీయ సమస్యగా మార్చే కుట్ర ఇప్పుడు జరుగుతున్నది. రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అటవీ భూమిని నామరూపాల్లేకుండా చేసే ప్రయత్నం మొదలుపెట్టిన దగ్గరి నుంచి తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసిన, పనిచేస్తున్న మీడియా సంస్థల ద్వారా ఈ కుట్రలు మరింత ఊపందుకున్నాయి. సాక్షాత్తు సుప్రీంకోర్టు 'కంచ గచ్చిబౌలి ఫారెస్ట్' అని ప్రస్తావించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటిలాగే అబద్ధాల ప్రచార అస్త్రాన్ని సంధిస్తూ వస్తున్నది.ఏప్రిల్ 16న కేసు విచారణ జరగనున్న నేపథ్యంలో కంచ గచ్చిబౌలిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నివేదిక ఇవ్వడానికి కేంద్ర సాధికార కమిటీ హైదరాబాద్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడు పార్టీలు కమిటీకి చుక్కలు చూపించాయని ఓ చానల్‌లో 'బర్నింగ్ టాపిక్' అనే ప్రోగ్రామ్‌లో కథనాలు ప్రదర్శించారు. ఇది ముమ్మాటికీ రాజకీయ అంశంగా ముద్ర వేసే కుట్రే. ఇందులో భాగంగానే ఒకవైపు పార్టీల వాదనలు అని చెప్తూనే, కాంగ్రెస్ మీద ఆరోపణలతో పాటు ఇందులోకి బీజేపీని లాగేసింది బీఆర్ఎస్ అనే తన ఉద్దేశాన్ని ఆపాదించే ప్రయత్నం చేసింది ఆ చానల్. దేశమంతటికి, జాతీయ మీడియాకు ఇది పర్యావరణ కోణంలో కనిపించగా.. తెలంగాణలో చాలా మీడియా సంస్థలకు ఇది రాజకీయ కోణంగా మాత్రమే ఎందుకు కనిపిస్తుందనేది అసలు ప్రశ్న.ఒకవైపు కంచ గచ్చిబౌలి భూములు ముమ్మాటికీ వర్సిటీకి చెందినవేనని సాధికార కమిటీ ఎదుట బీఆర్ఎస్ గట్టిగా వాదించిందని అంటూనే, మరోవైపు ఈ వ్యవహారంలో బీజేపీ మధ్యేమార్గంగా వర్సిటీ వైపు ఉందని ఎల్లో మీడియా చెప్పింది. భూములు యూనివర్సిటీకి చెందినవేననే మాటకు.. వర్సిటీ వైపు ఉండటానికి వ్యత్యాసం ఏంటో వాళ్లకే తెలియాలి. యూనివర్సిటీ వైపు బీజేపీ ఉండటమనేది మధ్యేమార్గం ఎలా అవుతుందో రాసిన వాళ్లకే తెలియాలి. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడేది కానీ ఇక్కడ విచిత్రంగా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ మీదే బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని కవర్ చేయడానికి సదరు చానల్ గట్టిగానే ప్రయత్నించింది. రూ.10 వేల కోట్ల కుంభకోణం ఆరోపణలు కాంగ్రెస్‌తో పాటు తన మీదికి వచ్చేదాకా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ అంటీముట్టనట్టుగానే ఉందని ఇదే ప్రోగ్రామ్‌లో ఒక వ్యాఖ్య చేయడం కొసమెరుపు.మీడియా కథనాల్లో విశ్వసనీయతపై కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదైనా కీలక సంఘటన జరిగినప్పుడు సంబంధిత డేటాను, డాక్యుమెంట్లతో సహా సంపాదించి వార్తలు ప్రసారం చేసే ఆ చానల్‌కు కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి డేటా, డాక్యుమెంట్లు కనిపించలేదా? లేక ఈ అంశాన్ని రాజకీయ అంశంగా మార్చడానికి వాస్తవాలు దాచిపెట్టారా? అనేది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ అనుకూల చానళ్ల విషయంలో ఈ సందేహానికి తావు లేదు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వ అజెండా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అజెండానే వాటి కార్యాచరణ కాబట్టి.బుల్డోజర్లతో చెట్లన్నీ నేలమట్టం చేయడం వల్ల ఆవాసాలు కోల్పోయి కుక్కల దాడుల్లో జింకలు ప్రాణాలు కోల్పోతుంటే.. దాన్ని కప్పిపుచ్చడానికి ఎండాకాలం నీళ్ల కోసం బయటికొచ్చి చనిపోతున్నాయని, హెచ్‌సీయూలో ఇదంతా సహజమని ఎల్లో మీడియా అబద్ధపు కథనాలు వండివారుస్తున్నది.బీకాన్ సంస్థతో టీజీఐఐసీ ఒప్పందం చేసుకునే నాటికి ఆ భూములు నిషిద్ధ జాబితాలోనే ఉన్నాయి. యాజమాన్య హక్కులు లేకుండానే టీజీఐఐసీ ఈ భూములను ఎట్లా కుదువబెట్టి రూ.10 వేల కోట్ల లోన్ తీసుకుందని, భూముల విలువను ఎకరం రూ.100 కోట్ల నుంచి రూ.75 కోట్లకు తగ్గించి, భారీ ఆర్థిక కుంభకోణం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధారాలతో సహా బయటపెట్టారు. అయితే కంచ అంటే గ్రేజింగ్ అని, పశువులు మేసే ప్రాంతమని, ఏండ్లుగా ఖాళీగా ఉండటం వల్ల చెట్లు పెరిగాయని మంత్రి శ్రీధర్‌బాబు తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు.గతంలో ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో హామీలన్నీ అమలు చేశామని చెప్పారు. కానీ, తెలంగాణలో క్షేత్రస్థాయిలో హామీలు ఎంతవరకు అమలయ్యాయనేది ప్రజలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెప్పే మాటల్లో విశ్వసనీయత ఎంతనేది ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.'నమ్మికొని అధికారము ఇస్తే నమ్మకము పోగొట్టుకుంటివి పదవి అధికారము బూని పదిలముగా తల బోడిజేస్తివి' అన్న మహాకవి కాళోజీ మాటలను ఇప్పుడు అక్షరాలా నిజం చేసి చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ భూముల వ్యవహారం అటవీ, వన్యప్రాణులు, పర్యావరణం, హెచ్‌సీయూకు సంబంధించినది. దీన్ని దారిమళ్లించి, కేవలం రాజకీయ అంశంగా మారిస్తే అంతిమంగా నష్టం తెలంగాణ సమాజానికే. మరి లాభం ఎవరికి అంటే తెలంగాణ ద్రోహులకు, వ్యతిరేకులకు అనేది సుస్పష్టం.

# శతవసంతాల కుసుమాకరం



రామరాజు పల్లెపదాలలో, పామరజనాలలో పరిఢవిల్లిన సమాజ సంస్కృతుల్లోని మహత్త్వాన్ని దాక్షిణాత్య భాషల్లోనే ప్రప్రథమంగా వెలుగులోకి తెచ్చిన క్రాంతదర్శులు ఆచార్య బిరుదురాజు రామరాజు.పల్లెపదాలలో, పామరజనాలలో పరిఢవిల్లిన సమాజ సంస్కృతుల్లోని మహత్త్వాన్ని దాక్షిణాత్య భాషల్లోనే ప్రప్రథమంగా వెలుగులోకి తెచ్చిన క్రాంతదర్శులు ఆచార్య బిరుదురాజు రామరాజు. అనాదృత వాఙ్మయంగా ఈసడించుకున్న జానపదాన్ని అందలాన్నెక్కించి అక్షరాభిషేకం చేసిన అమృతమూర్తులు వారు. జానపదం జ్ఞానపథం అంటూ వివిధ విశ్వవిద్యాలయాల్లో విశిష్ట పరిశోధన విభాగంగా విరాజిల్లుతూ నేటికి మూణ్నాలుగు వందలకుపైగా పరిశోధన గ్రంథాలు వెలువడడానికి నిస్సందేహంగా వారు చూపిన తోవయే రాజమార్గం. మరెన్నో సిద్ధాంత గ్రంథాలకు తెరిచిన ద్వారం వారి సిద్ధాంత గ్రంథం. ఎంత తరచి చూసినా తరగని గనిగా జానపదం ఇంకా ఇంకా విస్తరిస్తూనే ఉంది.తాళీదళ సంపుట ప్రకట కాంతారాలలో మూలుగుతున్న ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్యాలనెన్నింటినో సేకరించి వెలుగులోకి తెచ్చిన పరిశోధన తత్పరులు వారు. సంస్కృత 'వసుచరిత్ర', శ్రీకృష్ణదేవరాయల 'జాంబవతీ పరిణయం', శ్రీనాథ కృత 'శివరాత్రి మహాత్యం' (పంచమాశ్వాసం), చింతలపల్లి ఛాయాపతి 'రాఘవాభ్యుదయం', సాయపనేని వెంకటాద్రి నాయకుని 'సకలజీవ సంజీవనం', మధురవాణి 'రామాయణసార తిలకం', కాకతీయ ప్రతాపరుద్రుని 'ఉషా రాగోదయం', వెల్లాల ఉమామహేశ్వరశాస్త్రి 'శృంగారశేఖర భాణం', 'ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం' మొదలైనవాటిని తొలిసారిగా లోకానికి తెలియజేసిన పరిశోధక వతంసులు వారు. 'మరుగున పడిన మాణిక్యాల'ను 'చరిత్రకెక్కిన చరితార్థులు'గా మార్చగలిగిన వారి పరుసవేదితనం ఆశ్చర్యదాయకం.పారతంత్ర్య శృంఖలాబద్ధమైన సమాజంలో పుట్టి, కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజా ఉద్యమాలలో చూపిన తెగువ, కనబరిచిన ఆసక్తి, సమాజ పరిణామ గమనాల పట్ల వారికున్న అవగాహనకు దర్పణం. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులుగా, ఆచార్యులుగా చూపిన దీక్షాదక్షతలు, కాకతీయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ సమయంలో దాని రూపురేఖలను తీర్చిదిద్దిన వారి సామర్థ్యం.. దూరదృష్టి నేటికీ ఆదర్శప్రాయం. ప్రాచ్యవిద్వన్మహాసభల నిర్వహణలో, జానపద సదస్సులను, సారస్వత శిబిరాలను నడిపించిన తీరులో, పలు సాహిత్య సాంస్కృతిక సంస్థలకు పట్టుకొమ్మ అయి నిలిచిన రీతిలో వారి దార్శనికత సువ్యక్తం. వివిధ విశ్వవిద్యాలయ తెలుగుశాఖలకు పాఠ్యప్రణాళిక సంఘ సభ్యునిగా, పరీక్షకునిగా వారు చేసిన దోహదం అపూర్వం.సంస్కృత సాహిత్యానికి ఆంధ్రుల సేవను ఉగ్గడించినా, గీర్వాణాంధ్ర కావ్యాలను పరిష్కరించినా, ఉర్దూ-తెలుగు నిఘంటువులను నిర్మించినా, ఎన్నెన్నో పరిశోధనా పత్రాలను సమర్పించినా, ఎందరికో పర్యవేక్షకులై మార్గదర్శనం చేసినా ఇంకా ఎడతెగని సాహిత్యపిపాస వారిలో గోచరించి ఆశ్చర్యం గొలిపేది. మొదటి సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ లభించినా, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్‌గా ఉన్నతోద్యోగం వచ్చినా వాటిని తోసిరాజని అధ్యాపక వృత్తినే స్వీకరించడం తెలుగు భాషా సంస్కృతుల మీద, అధ్యయన అధ్యాపనల మీద వారికున్న ప్రగాఢ అభిమానానికి తార్కాణం. విద్యాభ్యాస కాలంలో, ఉద్యోగ నిర్వహణలో ఎవరికీ తలవంచని రాజసం, ఎవరినీ యాచించని ఆత్మాభిమానం, నిలబెట్టుకున్న ఆత్మగౌరవం సింహ సదృశంగా మెలిగిన విధానం అనితర సాధ్యం. అపూర్వాంశం. అఖిలభారత స్థాయిలో జాతీయ పరిశోధనాచార్యులుగా వారు పొందిన అరుదైన గౌరవం తెలుగునాట 'అద్వితీయమైనది', నిరుపమానమైనది. శివానంద విశిష్ట పౌరసన్మానం, అజో విభో కందాళ ప్రతిభామూర్తి సత్కారం, తెలుగు విశ్వవిద్యాలయ విశిష్ట పురస్కారం, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సన్మానం, సీపీ బ్రౌన్ అకాడమీ సత్కారం మొదలైనవి వారు జీవితంలో పండించుకున్న ఉన్నతత్వానికీ, సాధించుకున్న ఉత్తమత్వానికీ ఎత్తిన జయపతాకలు.సాహిత్య పరిశోధనం, సామాజిక పరిశీలనం, వైయక్తిక జీవనం అంతిమ గమ్యం ఆధ్యాత్మికపుటంచులు చేరుకోవడమేనన్నది వారి జీవితం ద్వారా మనం నేర్చుకోవాల్సిన పాఠం. ఉద్యోగ విరమణ అనంతరం రెండున్నర దశాబ్దాలపాటు 'ఆంధ్రయోగుల సేవ'లో వారు జీవితాన్ని కర్పూరంలా కరిగించుకొన్న తీరు అనితర సాధ్యం. ఏడు సంపుటాలలో 500 దాకా ఆంధ్రయోగుల జీవిత విశేషాలు, వారు చూపిన లీలలను సేకరించి, అక్షరీకరించి అందించిన వారి శ్రమ నాన్యతో దర్శనీయం. నవవిధ భక్తుల్లో స్మరణభక్తికి నిదర్శనం ఈ 'ఆంధ్ర యోగుల' సంపుటాలు సత్యసాయి పాదపద్మాల చెంత సమర్పించుకున్న వారి జీవితం ధన్యం, వారి రచనావ్యాసంగం ధన్యతమం. 1983లో ఎంఏ విద్యార్థిగా చేరిన నన్ను వారు చేరదీసిన తీరు, అజీవం ప్రదర్శించిన వాత్సల్యం ఎంతో అపురూపమైనవి. 1984లో వారి షష్టిపూర్తి ఉత్సవంలో కార్యకర్తగా పనిచేసిన నాకు, వారి అంతిమయాత్రలో చిట్ట చివరిదాకా నిలిచి అశ్రునివాళి అర్పించిన నాకు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని హోదాలో అధికారికంగా వారి శతజయంతి ఉత్సవంలో అంజలి ఘటించే సౌభాగ్యం సిద్ధించడం నిజంగా నాకు ఆనందదాయకం.

## బంగారం మెరుపులు వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

## గోల్డ్ లోన్ చెల్లింపుల్లో ఇబ్బందులకు చెక్ త్వరలో కొత్త విధానం తేనున్న ఆర్‌బీఐ



అత్యవసర పరిస్థితుల్లో చాలామంది ఆర్థిక అవసరాల కోసం బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాలు తీసుకుంటారు. ఈ రుణాలు సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం బంగారం రుణాలను వడ్డీతో కలిపి అసలు కలిపి చెల్లించాల్సిందే. దాంతో చాలామంది వడ్డీతో కలిపి గడువులోగా తిరిగి చెల్లించడం ఇబ్బందికరంగా మారుతున్నది. దాంతో బంగారు ఆభరణాలు వేలానికి వెళ్లే పరిస్థితి నెలకొంది. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపబోతున్నది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బంగారం ఆభరణాలపై తీసుకునే రుణాలను ఈఎంఐ రూపంలో చెల్లించే సదుపాయాన్ని తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బంగారు రుణాల మంజూరులో అవకతవకల నేపథ్యంలోనే ఈఎంఐ విధానం అయితే బాగుంటుందని ఆర్‌బీఐ భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని సెప్టెంబర్ 30న ఆర్బీఐ సర్క్యులర్‌లో పేర్కొంది. బంగారంపై రుణాలు అందించే సంస్థల పనితీరులో అవకతవకలు జరిగినట్లు ఆర్‌బీఐ గుర్తించింది. రుణాల సోర్సింగ్, మదింపు కోసం ఉపయోగించే థర్డ్ పార్టీల్లో అనేక లోపాలు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఆభరణాల వేలంలోనూ పారదర్శకత లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల గోల్డ్ రుణాల్లో భారీగానే వృద్ధి ఉందని రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అభిప్రాయపడింది. వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో మార్చి 2025 నాటికి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకుల ఆభరణాల రుణాలు 51 శాతం పెరిగి రూ.1.4 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు పేర్కొన్నాయి.

## గోల్డ్ లోన్లకూ ఈఎంఐలు

### పరిచయం చేసే యోచనలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు

### రుణాల మంజూరులో లోపాల్ని గుర్తించిన ఆర్బీఐ



గోల్డ్ లోన్లకూ త్వరలో ఈఎంఐలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గృహ, వాహన, వ్యక్తిగత, విద్యా తదితర రుణాలకే నెలవారీ వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) సౌకర్యం ఉన్నది. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే అప్పులకు ఈ సదుపాయం లేదు. అయితే ఈ రుణాల మంజూరులో ఆర్బీఐ రకరకాల లోపాలను గుర్తించింది. దీంతో బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారంపై రుణాలకూ ఈఎంఐలను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

**ఇదీ సంగతి..**

బంగారు ఆభరణాలను తనఖా పెట్టి తీసుకునే రుణాల్లో లోపాలను గుర్తించామని ఈ సెప్టెంబర్ 30న ఓ సర్క్యులర్‌లో ఆర్బీఐ తెలిపింది. విలువ, పరిశీలన, రుణగ్రహీత ఆర్థిక సామర్థ్యం, వేలం వంటి అంశాల్లో బ్యాంకులు, రుణదాతలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లిస్తారా? లేదా? అన్నది చూడాలని ఆర్బీఐ అంటున్నది. దీంతో ఈఎంఐ ఆధారిత వ్యవస్థను గోల్డ్ లోన్లకూ తేవాలనుకుంటున్నట్టు బ్యాంకర్లు చెప్తున్నారు. కాగా, సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు రూ.1.4 లక్షల కోట్ల గోల్డ్ లోన్లను ఇచ్చాయి. గతంతో పోల్చితే 51 శాతం పెరిగాయి.

## వరుస పతనాలకు బ్రేక్

### సెన్సెక్స్ 239, నిఫ్టీ 65 పాయింట్ల లాభం




దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఐటీ, వాహన షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులుగా నష్టపోయిన సూచీలు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 239.37 పాయింట్లు అందుకొని 77,578.38 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ ఏడు రోజుల పతనం నుంచి లాభాల్లోకి మళ్లింది. మార్కెట్ ముగిసే సమయానికి 64.70 పాయింట్లు అందుకొని 23,518.50 వద్ద స్థిరపడింది. గత ఏడు సెషన్లలో నిఫ్టీ 1,030 పాయింట్లు లేదా 4.3 శాతం పతనం కాగా, సెన్సెక్స్ 3,000 పాయింట్లు తగ్గి 77,300కి పడిపోయిన విషయం తెలిసిందే. ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపడం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, అమెరికా బాండ్ ఈల్డ్ బలపడటం సూచీల పతనానికి ప్రధాన కారణాలు. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా..రిలయన్స్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.

# హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

### తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సైప్లె, లీజింగ్ 25 శాతం చొప్పున పతనం

### జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం. దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సైప్లె, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

**రివర్స్ గేర్‌లో..**

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సైప్లె కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.


**ఢిల్లీ, బెంగళూరుల్లో..**

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సైప్లెనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

**లీజింగ్‌లో..**

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిలీ-ఎన్‌సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

# నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు కానీ సాయంత్రం మాత్రం



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం క్లోజ్‌లో ఉంటాయి. నేడు మహారాష్ట్ర ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో బంద్ ఉంటాయని ప్రకటించారు. కానీ సాయంత్రం మాత్రం కొన్ని రకాల ట్రేడింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. నేడు (నవంబర్ 20) బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఉదయం సమయంలో ట్రేడింగ్ ఉండదు. ఈరోజున ఈక్విటీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ), సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాల్లో ఎలాంటి ట్రేడింగ్ ఉండదని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బీఎస్ఈలు ప్రకటించాయి. అయితే మహారాష్ట్రలో ఈరోజు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కమోడిటీ మార్కెట్ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయబడుతుంది.

**సాయంత్రం మాత్రం...**

అయితే సాయంత్రం సెషన్‌లో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ కొనసాగుతుంది. ఇది సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచే ఉంటుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు రాత్రి 9 గంటల వరకు జరుగుతాయి. ఎన్నికల సంఘం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15, 2024న ప్రకటించింది. ఈ క్రమంలో 288 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతుండగా, 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు శనివారం నవంబర్ 23, 2024న జరుగుతుంది.

**ఈరోజు బ్యాంకులకు కూడా సెలవు...**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ప్రకారం నవంబర్ 20 న మహారాష్ట్ర అంతటా అన్ని బ్యాంకులు మూసివేయబడతాయి. అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు.

నిన్న మార్కెట్ ఎలా ఉంది?

భారత స్టాక్ మార్కెట్లో వరుసగా ఏడు రోజు క్షీణత మంగళవారంతో ముగిసింది. సెన్సెక్స్ 239.37 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద, నిఫ్టీ-50 64.70 పాయింట్ల లాభంతో 23,472.75 వద్ద ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు పెరగడం మార్కెట్‌ను బలపరిచింది. దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌కు మద్దతునిచ్చాయి. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 1,100 పాయింట్లు పెరిగింది. అయితే నిఫ్టీలోని 50 కంపెనీలలో 27 కంపెనీల షేర్లు చివరి గంటలో అమ్మకాల కారణంగా లాభాలు పరిమితమయ్యాయి.

**చివరి సమయంలో...**

కానీ ట్రేడింగ్ చివరి గంటలో రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీ అమ్మకాల కారణంగా మార్కెట్ లాభాలను కోల్పోయింది. మంగళవారం నాటి సెషన్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 3411 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2783.89 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబర్ 2024 తర్వాత విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు నవంబర్ నెలలో కొనసాగుతాయి. నవంబర్ మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.22420 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# రోజుకు రూ.7 డిపాజిట్‌తో నెలకు రూ.5000 పెన్షన్ మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్




ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేయడానికి ప్రయత్నిస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉన్న ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అలాగే మంచి రాబడిని కూడా పొందుతారు. ఇది కాకుండా, కొంతమంది తమ వృద్ధాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టడంతోపాటు పెట్టుబడి నుండి పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెలా ఒకేసారి మొత్తం లేదా పెన్షన్ పొందే పథకం కోసం చూస్తారు. ఈ సందర్భంలో, ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన చాలా ప్రజాదరణ పొందింది. దీని చందాదారుల సంఖ్య 7 కోట్లకు చేరింది. ప్రభుత్వ అటల్ పెన్షన్ యోజన పదవీ విరమణ తర్వాత ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకుండా వృద్ధాప్యాన్ని సరదాగా గడపడానికి బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వం పెన్షన్‌కు హామీ ఇస్తుంది. మీరు ప్రతి నెలా చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మీ వృద్ధాప్యాన్ని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. ప్రతిరోజూ ఒక కప్పు టీ ధర కంటే తక్కువ పొదుపు చేయడం ద్వారా మీరు ప్రతి నెలా రూ. 5000 పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ద్వారా వృద్ధాప్యాన్ని హాయిగా గడపాలన్న కల నెరవేరుతుంది. ఇందులో రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో పెట్టుబడికి వయోపరిమితి 18 నుండి 40 సంవత్సరాల వరకు నిర్ణయించబడింది.

**ప్రతి నెలా 5000 రూపాయల పెన్షన్**

ఈ పథకం కింద పింఛను పొందాలంటే కనీసం 20 ఏళ్లపాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అంటే, మీకు 40 ఏళ్లు నిండి ఇంకా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, మీకు 60 ఏళ్లు వచ్చిన వెంటనే మీకు పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీ వయస్సు 18 సంవత్సరాలు అనుకుందాం.. ఆపై ప్రతి నెలా 210 రూపాయలు డిపాజిట్ చేయడం ద్వారా పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో రోజుకు కేవలం 7 రూపాయలు మాత్రమే. మీరు 60 తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ పొందవచ్చు. మరోవైపు, మీకు 1,000 రూపాయల పెన్షన్ కావాలంటే, మీరు ఈ వయస్సులో ప్రతి నెలా 42 రూపాయలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మీ వయస్సును బట్టి పెన్షన్ కోసం కొంత మొత్తాన్ని ప్రతి నెల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అటల్ పెన్షన్ యోజనలో చేరడం ద్వారా భార్యాభర్తలిద్దరూ నెలకు 10 వేల రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చు. మరోవైపు 60 ఏళ్లలోపు భర్త చనిపోతే భార్యకు పింఛన్ సౌకర్యం లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించినప్పుడు, నామినీకి మొత్తం డబ్బు తిరిగి వస్తుంది. ఇందులో మీ ఇన్వెస్ట్‌కు రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు.

# గుండెల్లో కత్తి దించకలా ఓ అందమైన పిల్లా! ఏదైతేనేం...



చేప పిల్ల నీళ్లలోంచి ఆత్రంగా ఎగురుతూ గట్టున పడింది. ఆపై తిరిగి నీళ్లలోకి గెంతేందుకు చాలా ప్రయాసలు పడింది. వయసొచ్చిన అమ్మాయి.. గట్టున పడిన చేప పిల్ల ఒకటేనని అంటాడు ఓ ప్రముఖ కవి. ఏదైతేనేం.. ఇక్కడ ఇంచుమించు అలాంటి సన్నివేశంలోనే కనిపిస్తోంది స్టార్ డాటర్ సారా అలీఖాన్. తనదైన అందం యవ్వనంతో కట్టి పడేస్తున్న సారా అలీఖాన్ కి దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ ఏర్పడింది. ఈ బ్యూటీ తాను నటించిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యం కోసం పాకులాడుతోంది. తనలోని పరిణతిన బయటపెడుతోంది. ఇప్పుడు మర్డర్ ముబారక్ ప్రమోషన్స్ కోసం చాలా క్రియేటివిటీని ప్రదర్శిస్తోంది. సాంప్రదాయ రెడ్ కార్పెట్‌లు ఇంటర్వ్యూలను పక్కనపెట్టి సారా స్టన్నింగ్ ఫోటోషూట్లతో సినిమా థీమ్ ని ఎలివేట్ చేస్తోంది. తాజాగా బ్లాక్ ఫ్లోరల్ గౌను ధరించి స్టన్నింగ్ ఫోజ్ లతో కట్టి పడేసింది. ఖరీదైన సోఫాలో తనను చూడగానే ఆక్వేరియంలో ఈదుతున్న అందమైన చేపపిల్లలా కనిపించింది. సారా రకరకాల భంగిమల్లో కెమెరాకు ఫోజులిచ్చింది. %--% క్లబ్ యు టు డెత్%--% అనే పుస్తకాన్ని చదువుతూ కనిపించింది. ఇది సినిమా డార్క్ థీమ్‌ను ఫన్ వేలో సూచిస్తుంది. మరొక ఫోటోలో తన శరీరానికి కత్తిని గుండెలపైకి ఆన్చి కనిపించింది. సినిమా టైటిల్ కి తగ్గట్టే మర్డర్ అయిపోతావ్! అన్నట్టుగా ఉంది ఈ ఫోజ్. గుండెల్లో కత్తి దించకలా ఓ అందమైన పిల్లా! అంటూ ఇప్పుడు ఈ ఫోటోగ్రాఫ్స్ కి నెటిజనులు కామెంట్లు రువ్వుతున్నారు. మర్డర్ ముబారక్.. టైటిల్ కి తగ్గట్టే ఉత్కంఠభరితమైన హత్యల వెనక మిస్టరీ ఏమిటన్నది తెరపైనే చూడాలని మేకర్స్ చెబుతున్నారు. హోమీ అదజానీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సారా పాత్ర ఇందులో హంతకురాలా కాదా? అన్నది చూడాలి. నేడు విడుదలైన ఈ చిత్రంపై మిశ్రమ సమీక్షలు వచ్చాయి.




# అందాల షో తో దిశా అదుర్స్





లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల పరిచయం అయిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు మొదటి సినిమాతో టాలీవుడ్ లో సక్సెస్ దక్కించుకోలేక పోయింది. అదే సమయంలో హిందీలో ధోనీ సినిమాలో నటించే అవకాశం దక్కడం, ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో అక్కడ బిజీ అయ్యింది. బాలీవుడ్ లో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. బాలీవుడ్ లో ఈ అమ్మడు వరుసగా చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సొంతం చేసుకుంటూ ఉంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలతో రెగ్యులర్ గా నెట్టింట వైరల్ అవుతూనే ఉంటుంది.తాజాగా లైఫ్ స్టైల్ ఆసియా ఇండియా మ్యాగజైన్ కోసం దిశా పటానీ అందాల ఆరబోత ఫోటో షూట్ తో కవర్ పేజీకి ఫోజ్ ఇచ్చింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలతో మరో సారి నిరూపితం అయ్యిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో ఈ అమ్మడు ప్రభాస్ కు జోడీగా కల్కి సినిమాలో నటిస్తోంది. మరో వైపు బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు రెండు మూడు సినిమాలు చేస్తోంది. మరో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి హీరోయిన్ గా బిజీగా ఉన్న ఈ అమ్మడు ఇలా కవర్ పేజీ పై అందాల ఆరబోత ఫోటోలతో నెట్టింట ప్రేక్షకులకు కన్నుల విందు చేస్తుంది.

# అందాల షామా పింక్ అందాలు



1999 లో మాన్ సినిమా తో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి అక్కడ నుంచి బుల్లి తెరపై యే మేరి లైఫ్ హై టీవీ సిరీస్ ద్వారా ప్రేక్షకుల్లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ షామా సికిందర్. నాలుగు పదుల వయసు దాటినా కూడా అందాల విషయంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి పోటీ అన్నట్లుగా ఈ అమ్మడు నిలుస్తూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో నెట్టింట ఈ అమ్మడు రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా మరోసారి నెట్టింట ఈమె షేర్ చేసిన అందాల పింక్ డ్రెస్ ఫోటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇంతటి అందం ఉన్నా కూడా హీరోయిన్ గా ఆఫర్లు రావడం లేదని కొందరు అయ్యో పాపం అంటున్నారు. గత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ కేవలం సోషల్ మీడియా ద్వారా ప్రేక్షకులకు కన్నుల విందు చేస్తున్న ముద్దుగుమ్మ షామా సికిందర్ మళ్లీ హీరోయిన్ గా ఆఫర్లు దక్కించుకోవాలని, నటిగా బిజీ అవ్వాలని ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ కోరుకుంటున్నారు. అందాల షామా సికిందర్ అందానికి తగ్గ ఆఫర్లు, గుర్తింపు రాలేదు అనేది ఈ ఫోటోలు చూస్తే మళ్లీ అనిపిస్తోందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో షేర్ చేసిన ఫోటోలు చూసి అయినా ఫిల్మ్ మేకర్స్ ఈమెకు ఆఫర్లు ఇస్తారేమో చూడాలి.

# రాశీఖన్నా అలాంటి ట్రయల్స్ వేస్తోందా?



రాశీఖన్నా ఇండస్ట్రీకొచ్చిన కొత్తలో ఎలా ఉండేది? మధ్యలో ఎలా మారింది? ఇప్పుడు ఎలా ఉంది? అంటే అంటే రూప లావణ్యంలో రకరకాల వ్యత్యాలు గమనించవచ్చు. అమ్మడు ఆరంభంలో కాస్త చబ్బీలుక్ లో కనిపించేది. కొన్ని సినిమాలు అదే లుక్ మెయింటెన్ చేసేసరికి ఆమె సహా అభిమానులకు బోర్ కొట్టింది. దీంతో లుక్ ఛేంజ్ అంటూ వెయిట్ లాస్ అయింది. అవసరం మేర కొంత వెయిట్ తగ్గింది తప్ప పూర్తిగా చబ్బీ లుక్ కి దూరంగా కాలేదు. అలా కొంత కాలం జర్నీ సాగించింది. సౌత్ లో అవకాశాలు రావాలంటే ఆ మాత్రం మెయింటెన్ చేయకపోతే ఎలా అని ముందుకెళ్లింది. అయితే అమ్మడు రెండు..మూడేళ్లగా తెలుగు సినిమాలకంటే బాలీవుడ్..కోలీవుడ్ చిత్రాలపైనే ఎక్కువగా దృష్టి పెడుతుంది. గత ఏడాది పూర్తిగా ఖాళీగా ఉంది. ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల ముందుకు రాలేదు. అలాగని రాశీ కనిపించకుండా పోలేదు. అభిమానుల కోసం అప్పుడప్పుడు ఇన్‌స్టాలో చక్కెర్లు కొట్టేది. %ూశ్రీంశీ =ఝుుం% - హిట్ లవ్ స్టోరీ సీక్వెల్ లో హీరోని తప్పించిన హీరో! కొత్త ఫోటోలతో ఖుషీ అవ్వండని వదిలేది. అయితే అమ్మడు లుక్ విషయంలో మరింత సీరియస్ గా ఉందని తెలుస్తుంది. తాజాగా రాశీఖన్నా ఓ స్లిమ్ పిక్ ని ఇన్‌స్టాలో షేర్ చేసింది. రాశీ ట్రాన్సపర్మేషన్ కి స్టన్ అవ్వాల్సిందే అనిపించింది. జీరో సైజ్ ట్రై చేస్తుందా? అన్నంతగా లుక్ లో మార్పు కనిపిస్తుంది. ఆరెంజ్ కలర్ షోల్డర్ లెస్ న్యూ ఔట్ ఫిట్ లో అలాగే కనిపిస్తుంది. అమ్మడు గతం కంటే మరింత నాజుగ్గా కనిపిస్తుంది. రాశీముస్తాబైన విధానం..కాళ్లకు హై హీల్స్ ధరించి లాంగ్ షాట్ లో క్యాప్చర్ చేసిన పిక్ కావడంతో సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. రాశీ బ్యూటీని పొగిడేస్తు అభిమానులు చేస్తోన్న కామెంట్స్ అంతే ఆసక్తికరం. ఇక రాశీఖన్నా తమిళ్.. తెలుగు... హిందీ భాషలంటూ ఐదారు సినిమాలతో బిజి బిజీగా ఉంది.




# నవ్వుల రాయుళ్లు.. హీరోలయ్యారు





తెలుగు తెర 70ఎమ్ఎమ్ కన్నా విశాలమైనది. తనను అలరించిన నటుణ్ని వెండితెర బంగారంలా చూసుకుంటుంది. అనామకులను స్టార్లను చేసింది. సూపర్ విలన్‌ను మెగాస్టార్‌గా నిలబెట్టింది. వారసులకూ పట్టం కట్టింది. సెల్యులాయిడ్ స్క్రీన్‌కు కితకితలు పెట్టించిన కమెడియన్లనూ హీరోలు చేసిన ఘనత టాలీవుడ్ సొంతం. ఈ ఒరవడి పాతదే అయినా.. ఈ తరంలో మాత్రం నవ్వులు పంచుతున్న ఎందరో నటులు.. హీరోలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. తమ అదృష్టాన్ని నవ్వులతోనే పరీక్షించుకుంటున్నారు.

కమెడియన్లు హీరోలుగా ప్రయత్నించడం తెలుగు సినిమా చరిత్రలో పాతదే! బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో ఒకరిద్దరు మాత్రమే ఇలా హీరోలుగా సాహసం చేశారు. రెండో తరంలోనూ అదే ఒరవడి కొనసాగినా.. సినిమాల సంఖ్య విశేషంగా పెరిగింది. ప్రస్తుతం నలుగురైదుగురు కమెడియన్లు హీరోలుగా చేస్తూ మంచి హిట్లు తమ ఖాతాలో వేసుకుంటున్నారు. కమర్షియల్ ఫార్ములా కాకుండా.. విభిన్న కథలను ఎంచుకొని తమ కామెడీ టైమింగ్‌తో సినిమాకు హీరో టచ్ ఇస్తున్నారు.




గట్టి పొట్టివాడు

టాలీవుడ్ బ్లాక్ అండ్ వైట్ జమానాను ఏలిన కమెడియన్లలో పద్మనాభం ఒకరు. రేలంగి తర్వాత అంతటి ఘనుడన్న కీర్తి సంపాదించాడు. కమెడియన్ పాత్రలు వేసినా చాలా సినిమాల్లో పద్మనాభానికి ఒక పాట పెట్టేవారు దర్శక, నిర్మాతలు. అలా హీరోకున్నంత స్టార్‌డమ్ తెచ్చుకున్నాడు. ఆయనే స్వయంగా రేఖ అండ్ మురళి సంస్థను స్థాపించి హీరోగా అవతారం ఎత్తాడు. మొదటి ప్రయత్నంగా 'పొట్టి ప్లీడరు' సినిమాలో కథానాయకుడిగా కనిపించాడు. కోర్టు డ్రామా కథతో ప్రేక్షకులను అలరించాడు. మరో ప్రయత్నంగా 'శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న' సినిమాతో ముందుకొచ్చాడు. ఈ రెండు సినిమాలూ బాక్సాఫీస్ దగ్గర మంచి హిట్ సాధించాయి. ఈ చిత్రంలోని పాటలూ బహుళ జనాదరణ పొందాయి. పొట్టివాడే కానీ గట్టివాడు అనిపించుకున్నాడు. హీరోగా అవతారమెత్తిన మొదటి తెలుగు కమెడియన్‌గా పద్మనాభం పేరు ఎప్పటికీ నిలిచి ఉంటుంది.


హీరో బ్రహ్మి

'అహ నా పెళ్ళంట!'తో కమెడియన్‌గా ప్రేక్షకులకు పరిచయమైన నటుడు బ్రహ్మానందం. మొదటి సినిమాలో 'అరగుండు'గా అలరించిన ఆయన.. అనతి కాలంలోనే స్టార్‌డమ్ సొంతం చేసుకున్నాడు. హీరో ఎవరున్నా.. కమెడియన్ బ్రహ్మానందం ఓన్లీ అన్నంతగా పేరు తెచ్చుకున్నాడు. హీరోగానూ బ్రహ్మి మంచి ప్రయత్నాలే చేశాడు. 'బాబాయి హోటల్', 'పెళ్లామా మజాకా!', 'జోకర్ మామ సూపర్ అల్లుడు' తదితర సినిమాలు బ్రహ్మానందానికి హీరోగా మంచిపేరే తెచ్చాయి. అయితే, కొన్ని సినిమాలు కమర్షియల్‌గా అంతగా సక్సెస్ కాకపోవడంతో ఈ కామెడీ కింగ్ మళ్లీ నవ్వుల జర్నీ కంటిన్యూ చేశాడు.



అక్కుం బక్కుం

బాల నటుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అలీ కమెడియన్‌గా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించాడు. హీరో పాత్రలకు స్నేహితుడిగా అలీ పండించిన కామెడీ ఎప్పటికీ గుర్తుంటుంది. కమెడియన్‌గా పీక్‌లో ఉన్నప్పుడే 'యమలీల' సినిమాతో హీరోగా ప్రయత్నించాడు. ఆ చిత్రం మెగాహిట్ అవ్వడంతో బిజీ అయిపోయాడు. దాదాపు యాభై సినిమాల వరకు హీరోగా చేసి ప్రేక్షకులను అలరించాడు. ఘటోత్కచుడు, పిట్టలదొర, ఆలీబాబా అద్భుత దీపం, అక్కుం బక్కుం ఇలా ఏడాదికి రెండు మూడు చిత్రాల్లో హీరోగా క్రేజ్ సంపాదించుకున్నాడు.



భీమవరం బుల్లోడు

అలీ తర్వాత చాలాకాలం హీరోగా మరే కమెడియన్ ప్రయత్నించలేదు. కొరియోగ్రాఫర్ అవుదామని వచ్చి కమెడియన్‌గా స్థిరపడ్డ సునీల్ దీన్ని బ్రేక్ చేశాడు. 2006లో 'అందాల రాముడు' సినిమాతో హీరోగా ప్రయోగం చేశాడు. ఆ చిత్రం ఓ మోస్తరు కలెక్షన్లు రాబట్టినా.. కమెడియన్‌గానే కంటిన్యూ అయ్యాడు. 2010లో రాజమౌళి దర్శకత్వంలో 'మర్యాదరామన్న' సినిమాతో పూర్తిస్థాయి కథానాయకుడిగా మారాడు. తర్వాత కమెడియన్ పాత్రలు తగ్గిస్తూ వచ్చాడు. ఒకానొక దశలో కేవలం హీరో పాత్రలకే పరిమితం అయ్యాడు. పూలరంగడు, మిస్టర్ పెళ్లికొడుకు, తడాఖా, కృష్ణాష్టమి, ఈడు గోల్డ్ ఎహే%శా% ఇలా వరుసగా సినిమాలు చేశాడు. అయితే చాలా చిత్రాలు పెద్దగా ఆడకపోవడంతో హీరోగా సునీల్ క్రేజ్ తగ్గిపోయింది. కొన్నాళ్లకు తనకు అచ్చొచ్చిన కామెడీనే ఎంచుకొని మళ్లీ ఆ దారిలోకి వచ్చాడు.




'పుష్ప'తో విలన్‌గా సత్తా చాటాడు. ఇప్పుడు కమెడియన్‌గా, విలన్‌గా రాణిస్తూ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాడు ఈ భీమవరం బుల్లోడు.


జెట్‌స్పీడ్‌లో..

కమెడియన్లలో వేణుమాధవ్ ట్కస్టైల్ ప్రత్యేకం. మిమిక్రీపై పట్టున్న ఈ నవ్వుల నటుడి కెరీర్ జెట్ స్పీడ్‌లో దూసుకుపోయింది. కమెడియన్‌గా పీక్‌లో ఉన్నప్పుడు హీరోగానూ ప్రయత్నం చేశాడు. హంగామా, భూకైలాస్, ప్రేమాభిషేకం సినిమాల్లో కథానాయకుడి పాత్ర పోషించాడు. హీరోగా నటిస్తూనే.. వేరే సినిమాల్లో కామెడీ రోల్స్ చేస్తూ కెరీర్ ఇబ్బందిపడకుండా జాగ్రత్తపడ్డాడు. కమర్షియల్ ఈక్వేషన్స్‌కు తాను సరిపడనని భావించి హీరోయిజం నుంచి జెట్‌స్పీడ్‌లో వెనక్కి వచ్చి బతికున్నంత కాలం కమెడియన్‌గా కంటిన్యూ చేశాడు.

ప్రత్యేక హీరో

కమెడియన్‌గా బ్రహ్మానందం, అలీ అంత క్రేజ్ లేకున్నా.. శ్రీనివాస్ రెడ్డిది డిఫరెంట్ అప్పియరెన్స్! టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. యంగ్ హీరోలకు స్నేహితుడి పాత్రలో ఎన్నో సినిమాల్లో అలరించాడు. కమెడియన్‌గా అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా వస్తున్న తరుణంలోనే హీరోగా అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. 'గీతాంజలి'తో మంచి విజయాన్ని అందుకున్నాడు. తర్వాత హారర్ కామెడీ సినిమా 'ఆనందోబ్రహ్మ'తో ద్వితీయ విఘ్నాన్నీ అధిగమించాడు. 'జయమ్ము నిశ్చయమ్మురా' సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ సాధించాడు. కామెడీ పాత్రలు పోషిస్తూనే.. హీరోగా అవకాశం వస్తే వదలనంటున్నాడు శ్రీనివాస్ రెడ్డి.





డిఫరెంట్ సుహాస్

లుక్స్, స్మైల్‌తో కామెడీ పుట్టించగల నటుడు సుహాస్. కమెడియన్‌గా లాంగ్ జర్నీ పూర్తికాకముందే హీరోగా ప్రయత్నించి వరుస విజయాలు సొంతం చేసుకుంటున్నాడు. మొదటి ప్రయత్నంగా ఆయన హీరోగా నటించిన 'కలర్‌ఫొటో' సినిమా ఆహా ఓటీటీలో విడుదలై ప్రభంజనం సృష్టించింది. 'రైటర్ పద్మభూషణ్'లో సుహాస్ పెర్ఫార్మెన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. కామెడీతోపాటు ఎమోషన్స్ కూడా బాగా పండించి మంచి మార్కులు కొట్టేశాడు. తాజాగా 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాలోనూ తన యాక్టింగ్ పవర్ చూపించాడు. ఈ సినిమా కూడా మంచి టాక్ తెచ్చుకోవడంతో ఇప్పుడు హీరోగా సెటిల్ కావడానికి సిద్ధమవుతున్నాడు. తాజాగా సుహాస్ హీరోగా 'ఆనందరావు అడ్వెంచర్స్' అనే ఫాంటసీ సినిమా తెరకెక్కుతుండటం విశేషం.

అదే దారిలో వీళ్లూ..

ఎంత సీరియస్ సినిమాలో అయినా సరే.. వెన్నెల కిషోర్ పాత్ర రాగానే, థియేటర్‌లో నవ్వులు పూస్తాయి. డిఫరెంట్ మేనరిజమ్స్, క్యారెక్టరైజేషన్స్‌తో ఈ కమెడియన్ చాలా సినిమాల సక్సెస్‌కు కారణమయ్యాడు. 2013లో 'అతడు ఆమె ఓ స్కూటర్' సినిమాతో హీరోగా ప్రయత్నించిన కిషోర్.. 'ఎలుకా మజాకా' సినిమాలో బ్రహ్మానందంతో హీరోపాత్ర పంచుకున్నాడు. తాజాగా 'చారి 111'తో హీరోగా ప్రయత్నించాడు. ఇకపై ఈ నవ్వుల కిషోర్ ఎటుగా ప్రయాణిస్తాడో చూడాలి. 'సత్యం' సినిమాను ఇంటిపేరుగా మార్చుకున్న కమెడియన్ రాజేశ్. చాలాకాలం నవ్వులు పండించిన ఈ నటుడు ఇటీవల హీరోగా ప్రయత్నించాడు. 'పొలిమేర' సినిమాతో ఒక్కసారిగా తనలోని మరో కోణాన్ని చూపించాడు. 'పొలిమేర'తో ఓటీటీలో షాక్ ఇచ్చిన రాజేశ్.. దీనికి సీక్వెల్‌గా వచ్చిన 'పొలిమేర 2'తో బాక్సాఫీస్ దగ్గరా భారీ విజయాన్ని అందుకున్నాడు. జబర్దస్త్ కమెడియన్లు సుడిగాలి సుధీర్, షకలక శంకర్, ధన్‌రాజ్ సైతం హీరోలుగా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332